RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and register.

News from the Unreached

AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్ BA. L.L.B., M.C.J. వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 ‖ సంచిక : 273 ‖ హైదరాబాద్ ‖ సోమవారం, డిసెంబర్ 16, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

## ఈనెల 28 నుంచి అమల్లోకి మరో పథకం



ఖమ్మం: భూమిలేని పేద కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న హామీని ఈనెల 28 నుంచి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజు డిసెంబరు 28న నిరుపేద కూలీలకు మొదటి విడత డబ్బులు రూ.6వేలు ఇస్తామని ప్రకటించారు. వచ్చే సంక్రాంతి నుంచి రైతులకు రైతు భరోసా డబ్బులు అందజేస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి, రైతుల కోసం నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చు చేసిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి భారాస రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు భ్రమలు కలిగించి ప్రజలను మోసం చేయడమే భారాస నాయకులకు తెలుసన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల విస్తరణకోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేయనుందని వివరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తలమానికంగా మూసీని అభివృద్ధి చేయడానికి మూసీ పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టామన్నారు.

అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్‌రోడ్ అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్‌రోడ్ ఏర్పాటు చేస్తాం. ఔటర్ రింగ్‌రోడ్, రీజినల్ రింగ్‌రోడ్ మధ్య ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు అందించబోతున్నాం. రాష్ట్ర అప్పులపై భారాస నాయకులు పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న భారాస పాలకులు ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆసుపత్రులు, ఉద్యోగుల జీపీఎఫ్, మిడ్ డే మీల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర బకాయిలు రూ.40,154 కోట్లు. పదేళ్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భారాస ప్రభుత్వం రూ.7,11,911 కోట్లు అప్పులు చేసి ప్రజలపై భారం మోపింది. రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు 2014 నాటికి ఏడాదికి చెల్లించాల్సిన అప్పు రూ.6,400 కోట్లు ఉండగా, పదేళ్లలో భారాస చేసిన అప్పుల వల్ల ఏడాదికి రూ.66,782 కోట్లు చెల్లించే దుస్థితికి భారాస తీసుకెళ్లింది. సన్నాలపై క్వింటాకు ఇస్తున్న రూ.500 బోనస్ ద్వారా ప్రతి ఏకరాకు రూ.10వేల నుంచి 15వేల వరకు అదనంగా రైతులు లబ్ధి పొందుతున్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తోంది.

## రాష్ట్రంలో సాహితీ పర్యాటకం..!



అమరావతి, డిసెంబరు : రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకం, చారిత్రక స్థలాల పర్యాటకం ఉన్న మాదిరిగానే సాహితీ పర్యాటకం కూడా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఆదివారమిక్కడ మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ కమిటీ ప్రతినిధులు ఆయన్ను కలిశారు. 35 ఏళ్ల నుంచి విజయవాడలో పుస్తక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెబుతూ అందుకు సంబంధించిన వివరాలను వారు తెలియజేశారు. కొన్నేళ్లుగా పుస్తక మహోత్సవం నిర్వహణకు అవసరమైన స్థలం లేక ఇబ్బందులుపడుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. శ్రీశ్రీ, గురజాడ, చలం, గుర్రం జాషువా, విశ్వనాథ సత్యనారాయణ, తిలక్, దేవులపల్లి కృష్ణశాస్త్రి లాంటి గొప్ప కవులు, రచయితల స్వస్థలాలు, అక్కడ వారి జ్ఞాపకాలను కాపాడడం.. వారి సాహిత్య సేవలు తెలిపే స్మారక కేంద్రాల నిర్మాణం వంటి వాటి ద్వారా ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చన్నారు. మాతృ భాషపై నవతరంలోనూ, చిన్నారుల్లోనూ ప్రేమాభిమానాలు పెంచడంతో పాటు మన కవులు, రచయితల గొప్పదనాన్ని తెలియజేసేలా తెలుగు సాహితీ యాత్రలు నిర్వహించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. 'వేటపాలెం గ్రంథాలయం, రాజమహేంద్రవరం గౌతమి గ్రంథాలయం, కడప సి.పి.బ్రౌన్ గ్రంథాలయం లాంటి ప్రముఖ గ్రంథాలయాలు ఏపీలో ఉన్నాయి. వీటిని, కవులు, రచయితల నివాసాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్స్ ఏర్పాటు చేయవచ్చు. ఈ అంశంపై భాషా, సాంస్కృతిక శాఖ, పర్యాటక శాఖ ప్రణాళికలు రూపొందించాలి' అని చెప్పారు. ఆయన్ను కలిసినవారిలో బుక్ ఫెస్టివల్ ప్రతినిధులు టి.మనోహర్ నాయుడు, కె.లక్ష్మయ్య, గొల్లనారాయణరావు, సాందీపని ఉన్నారు.

## ప్రభుత్వ జీవోను ధిక్కరించి..



జగిత్యాల, డిసెంబరు 15 : ఉద్యమ తెలంగాణ తల్లిని, తల్లిలోని బతుకమ్మను కాపాడుకుంటామని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని గ్రామగ్రామాన ఎండగడతామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ జీవోను ధిక్కరించి జగిత్యాల జిల్లా కేంద్రంలో 22 అడుగుల ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు కవిత ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు ఉద్యమంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకున్నామని, ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తెలంగాణ తల్లి విగ్రహాన్ని, ఆమె చేతిలో ఉండే బతుకమ్మ కూడా వద్దంటోందని విమర్శించారు.

## తప్పు నాదే.. క్షమించండి



హైదరాబాద్ , డిసెంబరు 15 : జర్నలిస్టుపై దాడి ఘటనలో సినీనటుడు మోహన్ బాబు తన తప్పును అంగీకరించారు. బాధిత జర్నలిస్టు రంజిత్, అతని కుటుంబ సభ్యులకు స్వయంగా క్షమాపణలు చెప్పారు. జల్‌పల్లిలోని తన నివాసం వద్ద తాను చేసిన దాడిలో గాయపడి ఆస్పత్రిపాలైన జర్నలిస్టు రంజిత్‌ను మోహన్ బాబు ఆదివారం పరామర్శించారు. తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి సోమాజీగూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లిన ఆయన.. బాధిత జర్నలిస్టుకు క్షమాపణ చెప్పారు. రంజిత్ కుమార్తె, ఇతర కుటుంబసభ్యులకు కూడా క్షమాపణలు తెలియజేశారు. ఆ రోజు జరిగిన ఘటనకు తాను బాధపడుతున్నానని, అలా జరిగి ఉండాల్సింది కాదని, తప్పు తనదేనని రంజిత్‌తో అన్నారు.




# సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) : సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల ఆంజనేయులు అన్నారు .ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వాన్ని నిధులతో పాటు తమ సొంత నిధులను వెచ్చించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించినట్లు తెలిపారు. సొంత నిధులను వెచ్చించి అప్పుల పాలైనట్లు తెలిపారు. పెండింగులో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అమల బాలకృష్ణ, భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

## సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు





కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15, (వుదయం జిల్లా ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట గత ఆరు రోజులుగా నిరసన తెలుపుతున్న సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులకు సంఘీభావంగా ఆదివారం దీక్షా శిబిరాన్ని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు సందర్శించి మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి సంవత్సరం గడిచినా, సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించకపోవడం అన్యాయమని, వెంటనే ఈ విషయంలో చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలతో శ్రమ దోపిడీకి గురవుతున్న సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సాధక బాధకాలను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని తెలిపారు. న్యాయమైన డిమాండ్ల సాధనకై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

# ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన షష్టి బోనాలు ఈజ్ గాం శివ మల్లన్న స్వామిని దర్శించుకున్న సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.



కాగజ్ నగర్ డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి): కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని ఈజ్ గాం గ్రామంలో వెలిసిన ప్రాచీన శివ మల్లన్న దేవస్థానంలో షష్టి బోనాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. అదేవిధంగా పాత సారసాల గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాల పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో సిరిపురం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించడం జరిగింది.

# కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కారిడార్ ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలి

## సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 ( వుదయం జిల్లా ప్రతినిధి): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి సి సి ఎఫ్ ఇటీవల జిల్లాను సందర్శించినప్పుడు ఆసిఫాబాద్ మరియు సిర్పూర్ నియోజకవర్గాల్లో టైగర్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని తెలియజేయడం అన్యాయమన్నారు. ప్రజలను గాని, ప్రజాప్రతినిధులను గాని సంప్రదించకుండా ఇలా ప్రతిపాదనలు చేసి ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తే ప్రతిఘటిస్తామన్నారు. తగు ప్రాణాలికలు లేకుండా ఊర్లను తరలిస్తామని చెప్తున్నారని, ఈ విధానాన్ని భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుందని తెలియజేశారు. వెంటనే టైగర్ కారిడార్ ప్రతిపాదనను విరమించుకొని, పెద్దపులి వలన ఉత్పన్నం అవుతున్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, మాజీ జడ్పీటిసి అరిగేలా నాగేశ్వర్ రావు, మాజీ ఎంపిపి అరిగేలా మల్లికార్జున్, కొట్రంగి విజయ్, సతీష్, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, కృష్ణ కుమారి మల్లిక్, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు శ్రీదేవి, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, సుదర్శన్ గౌడ్, ఖాండ్రే విశాల్ మరియు అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప స్వామి నగర సంకీర్తన..



బయ్యారం(వుదయం ప్రతినిధి)డిసెంబర్ 15. : గురుస్వాములు పెద్దినేని వెంకటేశ్వరరావు,,పూర్ణ స్వామి,శ్రీనివాస్ చారి ఆద్వర్యంలో అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో బయ్యారంలో నిర్వహించిన నగర సంకీర్తన కన్నుల పండుగ గా సాగింది. భక్తుల కీర్తనలతో బయ్యారంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.నగర కీర్తన తో బయ్యారం మార్మోగింది.ఈ కార్యక్రమంలో తీగలపల్లి సాయి,కేశ సందీప్,రామ చారి,మద్దెల శివ,వీరన్న,రాజేష్,జగదీశ్, వీరరెడ్డి,రవి,రామకృష్ణ రెడ్డి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమంతో స్ఫూర్తిని పంచిన చాకలి ఐలమ్మ ఆశయ సాధనను అందరూ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, విజయ శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ విజయ గోపాల్ రావు, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, జీహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు వెంకటేష్, మహేష్, నర్సింగ్ గౌడ్, రజక సంఘం సభ్యులు యు.జనార్దన్, సత్తయ్య, రమేష్, రవీందర్, యాదయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి...

## : బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.6,28,700/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 18 చెక్కులను లబ్ధిదారులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, నాయకులు మేడి చంద్రశేఖర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న డ్రైనేజీ వాటర్...

## - పట్టించుకోని అధికారులు, ఎమ్మెల్యే కార్పొరేటర్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15,(వుదయం ప్రతినిధి ),సూరారం రామ్ లీలా మైదాన్ వద్ద డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ రిపేరింగ్ గత ఐదు సంవత్సరాలుగా పొంగిపొర్లుతున్న పట్టించుకోని జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే వివేకానంద, కార్పొరేటర్ సమాధానం చెప్పాలని ప్రజలు కోరుతున్నారు. కనీసం రూ.45 లక్షలు మంజూరు చేయించి పనులు చేయించలేని ఎమ్మెల్యే ప్రెస్ మీట్ లు పెట్టి కోతలు మాత్రం కోస్తాడని దీనిపై గతవారం ఫిర్యాదు చేసామని ఆకుల సతీష్ తెలిపారు. వాటర్ వర్క్స్ నుండి 45 లక్షలు కొత్త డ్రైనేజీ నాలా నిర్మాణానికి మంజూరు చేయించడానికి మా వంతు ప్రయత్నం చేస్తామని, ఇప్పటికైనా ఓట్లు వేసి గెలిపించిన బి అర్ ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, కార్పొరేటర్ ను ప్రజలు నిలదీయాలని బూటక హామీల తో గెలిచిన ప్రతినిధులకు ప్రజలు భవిష్యత్తులో బుద్ధి చెప్పాలని ఆకుల సతీష్ కోరారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎస్సై



ముధోల్:15డిసెంబర్ : మండల కేంద్రమైన ముధోల్ లోని ఎ స్సీ వసతి గృహాన్ని ఎస్సై సంజీవ్ కుమార్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు అందజేస్తున్న భోజన సౌకర్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం వసతి గృహాలకు 40 శాతం డైట్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. దీంతో విద్యార్థులు క్రమశిక్షణగా విద్యను అభ్యసించాలన్నారు. అనంతరం ఎస్సై విద్యార్థులకు పలు సలహాలు సూచనలను చేశారు. ఈ కార్య క్రమంలో ఎస్సీ వసతి గృహ ప్ర త్యేక అధికారి దేవేందర్, వార్డెన్ శారద ఉన్నారు.

# బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందజేసిన ఎమ్మెల్యే...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గత రెండు సంవత్సరాల క్రితం కరెంట్ షాక్ తో ప్రమాదానికి గురై మృతి చెందిన 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకటరామిరెడ్డి నగర్ కు చెందిన మహమ్మద్ అబ్దుల్ బాసిత్ (63) తండ్రి అఫ్జల్ కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా మంజూరు చేయించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బాధిత కుటుంబ సభ్యులకు నష్టపరిహారంగా 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విసి.వేమా రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు ఆసిఫా భాను, ఎండి.అబ్దుల్ అజీజ్, ఎండి.అబ్దుల్ అర్ఫాత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ - దేశ ఐక్యతకు మార్గదర్శి...

## : డాక్టర్ దాసి నాగరాజు (బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి)



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15,(వుదయం ప్రతినిధి ),సర్దార్ వల్లభాయ్ పటేల్ అంటే దేశ ఐక్యత, సమైక్యతకు చిరునామా! వారి పేరు భారతదేశ చరిత్రలో ఒక గౌరవప్రదమైన స్థానాన్ని కలిగి ఉంది. ఆయన భారతదేశం స్వతంత్రంగా మారిన తర్వాత దేశాన్ని ఐక్యంగా నిలిపే గొప్ప నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి రోజును దేశవ్యాప్తంగా ఆయన సేవలను స్మరించుకుంటాం వారి వర్ధంతి సందర్భంగా వారి సేవలను ఒకసారి నెమరు వేసుకుందాం. వల్లభాయ్ పటేల్ 1875 అక్టోబర్ 31న గుజరాత్ రాష్ట్రంలోని నడియాద్ గ్రామంలో జన్మించారు. ఆయన చిన్నతనం నుంచే గట్టి పట్టుదల, సమర్థతతో కనిపించారు. లండన్‌లో తన న్యాయవాద విద్యను పూర్తిచేసిన సర్దార్ వల్లభ భాయి పటేల్, స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వామ్యమయ్యారు. మహాత్మా గాంధీ ప్రభావంతో ఆయన బ్రిటిష్ ప్రభుత్వంపై సత్యాగ్రహం చేపట్టి, రైతుల సమస్యల కోసం అహింసా మార్గంలో పోరాడారు. భారతదేశ ఐక్యతకు పటేల్ కర్తవ్యం భారత స్వాతంత్ర్యానంతరం 565 స్వతంత్ర సంస్థానాలను భారతదేశంలో కలిపి, ఒకే దేశంగా మారేందుకు వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. అందుకే ఆయనను "లౌహ పురుషుడు" (ఉక్కు మనిషి )అని గౌరవంగా పిలుస్తారు. బర్డోలీ సత్యాగ్రహంలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో ఆయన నాయకత్వం చాలా ముఖ్యమైనది.

భారతదేశ మొదటి హోం మంత్రి, ఉప ప్రధాని అయిన పటేల్ కొత్తగా స్వతంత్రమైన భారతదేశానికి శాంతి, క్రమశిక్షణలు అందించారు. దేశం అభివృద్ధి చెందడంలో ఆయన కీలక విధానాలు అమలు చేశారు. పటేల్ దేశభక్తి, సామరస్య భావన ఇప్పటికీ భారతీయులకు ప్రేరణగా నిలుస్తున్నాయి. ఆయన చేసిన ఐక్యత కృషి ఆధునిక భారత్‌కు బలమైన పునాది వేసింది. వల్లభాయ్ పటేల్ తన జీవితమంతా దేశ సేవకు అంకితం చేశారు. ఆయన చూపిన మార్గం, చేసిన త్యాగాలు భారతీయులందరికీ మార్గదర్శకంగా నిలుస్తాయి. అంతా ఒక్కటై చేస్తే మనదేశం ఏమైనా సాధించవచ్చు మనలో ఉన్న శక్తి ప్రపంచంలో మరెక్కడా లేదు అని చెప్పారు. దీన్ని బట్టి వారి మాటలు మనం పరిశీలిస్తే దేశం అభివృద్ధి చెందని సమయంలో కూడా దేశం యొక్క శక్తి సామర్థ్యంపై వారికి ఎంత విశ్వాసం ఉందో మనం అర్థం చేసుకోవాలి.

వాస్తవానికి స్వతంత్ర భారత దేశానికి తొలి ప్రధాని వల్లభ భాయి పటేల్ కానీ గాంధీ పక్షపాతి ధోరణి నెహ్రూ కుట్ర ఫలితంగా ఉప ప్రధానిగా, హోమ్ మంత్రిగా సరిపెట్టుకోవలసి వచ్చింది. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టిన తర్వాత ప్రపంచంలోనే అతి ఎత్తయిన విగ్రహన్ని ఏర్పాటు చేసి పటేల్ చరిత్ర మరుగున పడకుండా కాపాడింది. ఈ విగ్రహం ఎత్తు 597 అడుగులు ఈ విగ్రహం దేశం యొక్క సమైక్యతకు చిహ్నం దేశానికి విశేషమైన సేవలు చేసిన వల్లభాయ్ పటేల్ 1950 డిసెంబర్ 15వ తేదీన ముంబై లోని బిర్లా హౌస్ లో తన తుది శ్వాశ విడిచారు. మహనీయులు నడిచిన మార్గంలో మన జీవితాలు కొనసాగిద్దాం.

# కీ.శే స్వర్గీయ కాసాని కృష్ణ ముదిరాజ్ 18వ వర్ధంతి వేడుకలు...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మల్లంపేట్, నిజాంపేట్, ప్రగతి నగర్, బాచుపల్లి ఎంపీటీసీగా పనిచేసిన కీ. శే. స్వర్గీయ కాసాని కృష్ణ ముదిరాజ్ సేవలు మరువలేనివని ముఖ్యంగా రాజీవ్ గాంధీ నగర్, సాయి నగర్, దేవేందర్ నగర్, ఇంద్రానగర్ కాలనీల ఏర్పాటుకు తను చేసిన సేవలు చిరస్మరణీయమని పలు కాలనీల కాసాని కృష్ణ ముదిరాజ్ అభిమానులు తెలియజేశారు. కాసాని కృష్ణ ఒక నాయకుడుగా కాకుండా తమ ఇంట్లో ఒక అన్నగా మెలిగేవాడని ఆపదలో తమకు అందించే సహాయం, ధైర్యం మరువలేనిదని పలు కాలనీల ప్రజలు తెలిపారు. కాసాని కృష్ణ లేని లోటు పూడ్చలేనిదని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని 18వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పిస్తు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# పార్టీ బలోపేతనికి ప్రతి కార్యకర్త పాటుపడాలి

## - జిల్లా సంస్థగత కార్యాశాలలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

## - ఉక్కుమనిషి గౌ.,,శ్రీ., సర్దార్ వల్లభాయ్ పటేల్ యావత్ తెలంగాణ ప్రజలు మరచిపోరు



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 ( వుదయం జిల్లా ప్రతినిధి ): కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరుణ్ కుమార్ లు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ సంవత్సర పరిపాలన వైఫల్యం పై బిజెపి పార్టీ ప్రజల తరఫునుంచి పోరాటం చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న సంస్థ గత ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు దిశగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త తమ వంతు బాధ్యతగా స్వీకరించి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమ అనంతరం ఉక్కుమనిషి మాజీ ఉప ప్రధాని గౌరవ శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు శక్తి కేంద్ర సంయోజకులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

## విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



భూపాలపల్లి , డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరపున పూర్తి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది... అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ..జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మాట్లాడడం జరిగింది అదేవిధంగా.. విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారు దాదాపు 18 సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా 19600 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని.. వారు మా దృష్టికి తీసుకోవడం జరిగింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా వారి యొక్క న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి అదేవిధంగా. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వాళ్లలో చాలామంది పాఠశాల విద్య యొక్క మెరుగు కోసం మా నైపుణ్యాలు మరియు పురుషుని అందిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు దాంతోపాటు మాలో చాలామంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారు ఉన్నారు అన్నారు మా యొక్క స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని వారికి ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.. అదేవిధంగా విద్యాశాఖ జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వాళ్లు 10 సంవత్సరాల పైనే కొందరు 20 సంవత్సరాలకు కూడా చేసిన వాళ్ళు ఉన్నారు తక్షణమే వారిని ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే రెగ్యులర్ చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేయడం జరిగింది... విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల ను రెగ్యులర్ చేయాలి.. ఎస్ఎఫ్ఐ విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు అన్నారు అదేవిధంగా అప్పటివరకు వారిని పే స్కేల్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా.. 2023 ఆగస్టు సెప్టెంబర్ నెలలో సమ్మె చేస్తున్నప్పుడు అప్పటి టీపీసీసీ అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రి రెగ్యులర్ చేయడం ఆయన అప్పటివరకు పేస్కల్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. 2023 ఆగస్టు అండ్ సెప్టెంబర్ నెలలో 29 రోజుల పాటు సమ్మె చేసిన క్రమంలో వరంగల్ జిల్లాలో తేదీ 13.9.2023 న.. శ్రీ రేవంత్ రెడ్డి గారు మా ధర్నా పాయింట్ వద్దకు వచ్చి జీవో ఇచ్చి సమస్యలను పరిష్కరించవచ్చు అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో సచివాలయం కి పిలిచి ఈ డిమాండ్ నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు అయినప్పటికీ ప్రభుత్వం వచ్చే సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు హామీ నెరవేరలేదని అన్నారు కావున తక్షణమే వారికి ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు .... అదేవిధంగా.. జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతికి సంబంధించి దీనికి సంబంధించి జిల్లాస్థాయిలో అదేవిధంగా మండల స్థాయిలో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో పాఠశాల స్థాయిలో కేజీబీవీ మరియు యుఆర్ ఎస్ స్థాయిలలో పనిచేసే ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయడంతో పాటు వారికి కనీస వేతనాలు పెంచాలి అని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా అందులో పని చేస్తున్నటువంటి వారు స్వీపర్సు కావచ్చు స్కావెంజర్స్ కావచ్చు వారికి ఇచ్చే నెలవారి జీతం కూడా తక్కువే అయినప్పటికీ వారు పనిచేస్తున్నారు తక్షణమే వీరికి సంబంధించి జీతాలు పెంచాలి వీరిని రెగ్యులర్ చేయాలి... విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్స్.

1. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి..
2. అప్పటివరకు తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలి
3. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు మరియు ఆరోగ్య భీమా 20 లక్షల సౌకర్యం కల్పించాలి
4. ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి మరియు చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి
5. ప్రభుత్వం మరియు విద్యాశాఖ నియామకాలలో వెయిటేజీని కల్పించాలి
6. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రింగేజ్ విధానాన్ని తీసివేయాలి...

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించకుండా కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ వెంటనే రెగ్యులర్ చేసి వారి వేతనాలు పెంచాలి దాంతోపాటు వారి డిమాండ్స్ ని కూడా పరిష్కరించాలి లేని యెడల పెద్ద ఎత్తున వారితో కలిసి నిరసనలు ర్యాలీలు చేపడతామని వారు అన్నారు ఎస్ఎఫ్ఐగా జిల్లా కమిటీ పక్షాన వారికి సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగింది. ఈ సమస్యలను అన్నింటిని పరిష్కరించకుండా ఉంటే వారికి మద్దతుగా వస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

# విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు

## - నాగర్ కర్నూల్ తీన్మార్ మల్లన్న టీం



నాగర్ కర్నూల్ డిసెంబర్ 15(వుదయం ప్రతినిధి) : ఆదివారం నాడు జిల్లా లోని బాలుర ఏ హాస్టల్ ను సందర్శించిన నాగర్ కర్నూల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం సందర్శించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కు విద్యార్థుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మిస్ చార్జీలు పెంచయని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అలాగే పదవ తరగతి విద్యార్థులు అధిక ఉత్తీర్ణత సాధించి మీ యొక్క హాస్టల్ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు సల్మాన్ ఖాన్ శివ వసీం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో చట్ట వ్యతిరేకంగా నడుపుతున్న బెల్టు షాపులను తొలగించాలి

## లిబట్టు చైతన్య. పి వై ఎల్ జిల్లా కార్యదర్శి. డిమాండ్






కొత్తగూడ డిసెంబర్ 15(వుదయం ప్రతినిధి ):ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ కొత్తగూడ గంగారం మండలాల నిర్మాణ జనరల్ బాడీని స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కల్తీ వెంకన్న అధ్యక్షతన నిర్వహించి, స్థానిక సెంటర్లో నినాదాలతో కూడుకున్న ప్లే కార్డ్స్ తో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టు చైతన్య పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో చట్ట వ్యతిరేకంగా నడుపుతున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల భారీ నుండి యువతను కాపాడాలని, గుట్కా అంబార్ పాన్ మసాలాలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మద్యం గంజాయి డ్రగ్స్ పేరుతో యువతను పెడమార్గం పట్టిస్తూ పాలకవర్గ ప్రభుత్వాలు వ్యాపారాలు చేస్తూ లక్షల కోట్లు గడిస్తున్నారని అన్నారు. సమాజ మార్పు కోసం బాధ్యతాయుతంగా ఉండవలసిన యువత నేడు దుర్ వ్యసనాల మూలంగా పెడదారి పడుతున్నారని వారు అన్నారు వెంటనే ప్రభుత్వాలు అరికట్టాలనిడిమాండ్ చేశారు.

అనంతరం కొత్తగూడా గంగారం నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు: ఈసం రామస్వామి,ప్రధాన కార్యదర్శి: తాళ్ల పెల్లి ప్రభాకర్లతో పాటు 13 మంది కార్యవర్గ సభ్యులను ఏకాగ్రభంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, గట్టి సురేందర్, యాదగిరి యుగంధర్,పసునూరి రాజమల్లు, మద్దెల వెంకటేష్, కాసర్ల నాగేష్, గట్టి సతీష్,గణేష్, ఐలబోయిన నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో అన్ని బూత్ కమిటీలు నూతనంగా వేయడం జరుగుతోంది బిజెపి..

## - రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు

## - వనపర్తి జిల్లాలో అన్ని బూత్ కమిటీలు నూతనంగా వేయడం జరుగుతోంది బిజెపి..



వనపర్తి డిసెంబర్15(వుదయం ప్రతినిధి): వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో బిజెపి పార్టీలో 172 బూత్ అధ్యక్షులుగా దానరి లక్ష్మారెడ్డి, 173 బూత్ అధ్యక్షునిగా గువ్వల శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, ఆధ్వర్యంలో మరియు సబి రెడ్డి వెంకట్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో అన్ని బూత్ కమిటీలు నూతనంగా వేయడం జరుగుతోంది రాబోయే రోజుల్లో గ్రామాల్లో బిజెపి పట్టిష్టపడుతుందని అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా బిజెపిని ఆదరించి గెలిపిస్తారని వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలన సుభిక్షంగా సురక్షితంగా కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు బూత్ అధ్యక్షులు తప్పకుండా గ్రామంలో ప్రతి పేదవారికి చేరే విధంగా చూడాలని సూచించారు 12 మందితో ఎన్నుకుంటారు1 అధ్యక్షుడు 2ప్రధాన కార్యదర్శి మరియు 3 బిఎల్ఎ టు 4మన్ కీ బాత్ ప్రతినిధి5 వాట్సాప్ గ్రూప్ ప్రతినిధి 6 లాభార్థి ప్రముఖ మిగతా 6 మంది సభ్యులు ఉంటారు. ఇందులో ఒక ఎస్టీ మహిళ ఒక బీసీ మహిళ ఒక ఎస్సీ మహిళ తప్పకుండా ఉంటారు. అన్ని రకాల సామాజిక వర్గాలు ఈ కమిటీలో ఉంటారు పూర్తిస్థాయిలో కమిటీ వేయడం జరిగింది భవిష్యత్తు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలు 66 మోసాలు చేశారని ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక నాన ఇబ్బందులు పడుతున్నారు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజలకు చెప్పింది ఒకటి చేసింది ఒకటి మహిళలకు 2500 రూపాయలు మరియు వృద్ధాప్య పింఛన్లు 4000 రూపాయలు ఇవ్వలేదు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయలేదు అదేవిధంగా రైతు భరోసా ఇంతవరకు ఊసే లేదు సంవత్సరం పూర్తయిన ఇంతవరకు నిరుద్యోగ భృతి లేదు సంవత్సర పూర్తి కాలంలో సంబరాలు చేసుకుంటా ఉన్నారు కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎవరు నమ్మే స్థితిలో లేరు కాబట్టి బిజెపి విజయ దంక మోగిస్తుందని ఈ సందర్భంగా బూత్ కమిటీ లో మాట్లాడడం జరిగింది ఈ బూత్ కమిటీలో ఇది 172 వ బూత్ కమిటీ వాట్సాప్ గ్రూప్ ప్రతినిధిగా ప్రధాన కార్యదర్శిగా మహేష్ కొత్త మధు సింహారెడ్డి లాబర్ది ప్రముఖ యం శ్యాంసుందర్ రెడ్డి మన్ కీ బాత్ ప్రముఖ ఎస్ లోకనాథ్ రెడ్డి బిఎల్ఎ టు గా, ఎస్ మైసూరా రెడ్డి 173 వ బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా జి విక్రం మన్ కీ బాత్ ప్రముఖ ఆర్ భాను ప్రకాష్ లాబర్ది ప్రముఖ జె గణేష్ బి ఎల్ ఎ టూ గా కే రవి వాట్సాప్ గ్రూప్ ప్రముఖ జి శ్రీకాంత్ వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అందరూ తప్పకుండా గ్రామ అభివృద్ధికి బిజెపి పార్టీకి ఎల్లవేళలా పనిచేయాలని సూచించడం జరిగింది. రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



గద్వాల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ - 2, పరీక్షల నేపథ్యంలో ఈనెల 16న సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ - 2, పరీక్షల విధులలో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణికి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# కోదండరామ ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే





డిసెంబర్ 15 దమ్మపేట (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సీతారాంపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయం శంకుస్థాపన కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఈ కార్యక్రమంలో ముందుగా పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు తదనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదండరామ ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని గ్రామంలో ఇలాంటి ఆలయ నిర్మాణానికై తలపెట్టిన గ్రామస్తులకు ఆలయ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వెల్లిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, అనప రెడ్డి పల్లి శివాలయ ధర్మకర్త, మారబోయిన శ్రీనివాసరావు, ఏ ఈ మహేష్ , జల్లిపల్లి కిషోర్, మారబోయిన హరిబాబు, హేమర్తి సత్యనారాయణ, జల్లిపల్లి పుల్లయ్య, చీకటి శ్రీనివాసరావు, ఎర్ర గొర్ల రాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్లి



మహబూబాబాద్ డిసెంబర్ 15(వుదయం ప్రతినిధి ):తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2, పరీక్షల నేపథ్యంలో తేది. 16.12.2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని అధికారులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2, పరీక్షల విధుల లో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరు,కావున ప్రజలు దీనిని గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

# అంగన్వాడీ సెంటర్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , డిసెంబర్ 15 దమ్మపేట (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలం జమేదార్ బంజర లో ఎఫ్ ఎఫ్ సి, నిధులు 10 లక్షలతో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనం ప్రారంభించిన అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న పిల్లలకు క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని అందించడంలో అంగన్వాడీలు మంచి పాత్ర పోషిస్తున్నారని అలాగే అంగన్వాడి సెంటర్లో పిల్లలకు మంచి పౌష్టికాహారం లభిస్తుందని అంగన్వాడి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి , పర్వతనేని ప్రసాద్ , చామర్తి గోపీశాస్త్రి , ముల్లపూడి వెంకటేశ్వరరావు, సుఘసాని శ్రీధర్ , మాజీ సర్పంచ్ కుంజా సూరిబాబు , రావు గంగాధర్ రావు , సోయం రామారావు , సిడిపిఓ హేమ సత్య , సూపర్వైజర్లు సత్యవతి ,సాలమ్మ ,శ్రీదేవి , అంగన్వాడీ టీచర్స్ రాజ్యలక్ష్మి , లక్ష్మీ , స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నర్సరీ పనులు ప్రారంభం

నడికూడ, డిసెంబర్ 15(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో నర్సరీ పను లు ప్రారంభించినట్లు శనివారం ఫీల్డ్ అసిస్టెంట్ నీరటి రాములు తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను పండ్లు, పూలు, నీడ నిచ్చే మొక్కలు (ఎవె న్యూ ప్లాంటేషన్ కోసం) తదితర మొక్కలను నర్సరీలో పెంచుతామని అన్నా రు. ప్రస్తుతం ఈజీఎస్ వర్కర్లతో రెండు రోజుల్లో బ్యాగ్ ఫిల్లింగ్ అవుతుం దని, తర్వాత వారం రోజులపాటు క్యూరింగ్ చేస్తామని తెలిపారు. అనంత రం విత్తనాలు, మొక్కలను ఏర్పాటుచేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ వర్కర్లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారెలి





డిసెంబర్ 15 దమ్మపేట (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణ నాచారం, తొట్టిపంపు, తాటి మల్లమ్మ గుంపు, జమేదార్ బంజర గ్రామాలలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురిని పరామర్శించారు తాటిమల్లమ్మ గుంపులో అనారోగ్యంతో మరణించిన తాటి కన్నారావు కుటుంబాన్ని పరామర్శించారు, జమేదార్ బంజర లో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న కారం రామలక్ష్మణ్ ని పరామర్శించి మెరుగైన వైద్యం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏ ఏం సి చైర్మన్ తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు..



రాయపర్తి డిసెంబర్ 15( వుదయం ప్రతినిధి): రాయపర్తి మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలో ముఖ్య అతిధిగా ఏ ఏం సి చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం , మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవకు సంబంధించిన అంశాలు, సమాజానికి సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలని చెప్పారు. ఈ వేడుకలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్ నాయక్ ,బీసీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ కుమారస్వామి, కిషన్ సెల్ మండల అధ్యక్షులునాగేశ్వరరావు,కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్, ఉల్లెంగల యాదగిరి, నర్సయ్య,రెంటల గోవర్ధన్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, ఎస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్యాల నరసింహమూర్తి,గారే బిక్షపతి, ఎండి మహమూద్, మచ్చ రమేష్,ఎండి గౌస్ ఖాన్, పిరని ప్రవీణ్, చిర్ర శ్రీధర్ ,ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐ ఫోన్ మొబైల్ అందించి నిజాయితీ చాటిన దేవస్థానం సిబ్బంది



ధర్మపురి,డిసెంబర్ 15 (వుదయం విలేఖరి): హైదరాబాద్ కు చెందిన భక్తుడు దేవస్థానం ప్రధాన ఆలయం వద్ద పడి పోయిన ఐ ఫోన్ మొబైల్ తిరిగి అందజేసిన ఘటన ధర్మపురి పట్టణంలో చోటుచేసుకుంది. ధర్మపురి శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి దేవస్థానం ప్రధాన ఆలయం వద్ద హైదరాబాద్ కు చెందిన గుంటుపల్లి. ఆంజనేయులు 65 వేల రూపాయల విలువైన ఆపిల్ ఫోన్ పడి పోయింది. దేవస్థానం సిబ్బంది వావి లాల. భూసాగర్ కు ఆ ఫోన్ కనిపించగా వెంటనే ఆలయ ఈవోకు విషయం తెలుపగా వారి ఆదేశాల మేరకు ఆదివారం సదరు భక్తునికి మొబైల్ అందజే శారు. ఈ ఘటనపై భక్తులు దేవస్థానం సిబ్బంది నిజాయితీపై హర్షం వ్యక్తం చేశారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో డిక్కీ జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ గారికి ఘనంగా సన్మానం



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15( వుదయం ): అంబేద్కర్ యువజన సంఘం లక్ష్మీపూర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ గా ఎన్నికైన నల్ల శ్యామ్ గారిని లక్ష్మీపూర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సన్మానించారు, ఇట్టి కార్యక్రమంలో లక్ష్మీపూర్ అంబేద్కర్ యువజన యువజన సంఘం అధ్యక్షుడు భూపెల్లి రాజేష్ మరియు మాజీ సర్పంచ్ చెరుకు జాన్ మరియు మాజీ సర్పంచ్ గర్వంద గంగన్న, ఆదర్శ బలహీన వర్గాల సంఘం అధ్యక్షుడు షేక్ హబీబ్ మరియు సంఘ సభ్యులు గుండ బాలయ్య గుండా రమేష్ పూదరి బుచ్చన్న దొంతుల భాస్కర్ లక్కం స్వామి నక్క నరసయ్య గిద్దెనాగరాజ్ లక్కం గట్టయ్య దాసరి ఇమ్మానియేల్ లక్కం హనుమంతు లక్కం పవన్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్సైకి ఘన సన్మానం



ముధోల్:15డిసెంబర్(వుదయం ప్రతినిధి) : మండల కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఇటీవలే బాధ్యతలను చేపట్టిన ఎస్సై సంజీవ్ కుమార్ ను ఆది వారం ముధోల్ గ్రామ పెద్దలు, యువకులు మర్యాదపూర్వకం గా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కో సం మీ సేవలు అమూల్యమైన వని,ప్రజా సమస్యల పరిష్కా రానికి న్యాయ పరంగా కృషి చే యాలని ఎస్సైని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్ ,ఈడే పో ల్ల లస్మన్న, ముత్యలోల్ల శంకర్, ధర్మజోల్ల శంకర్,మహేందర్, సంజీవ్, కీర్తి,సురేష్,విజయ్, భాస్కరోళ్ళ లావన్,కిరణ్, షా బాజ్, ఆరిఫ్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

- జిల్లా అందత్వ నివారణ సంస్థ, జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం






కొత్తగూడ డిసెంబర్ 15(వుదయం ప్రతినిధి ):శంకర కంటి ఆసుపత్రి,జిల్లా అందత్వ నివారణ సంస్థ జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఫినిక్స్ ఫౌండేషన్ ములుగు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరంను మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంకు కొత్తగూడ గంగారం మండలాల గ్రామాల నుండి 300 మంది హాజరయ్యారు. ఈ శిబిరా నికి పెద్దఎత్తున వృద్ధులు వచ్చి వైద్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపు, ఇతర సంబంధిత సమస్యల తో బాధపడుతున్న 100 మందికి గాను అందులో 77 మంది ని సర్జరీ నిమిత్తం, ఉచిత ఆపరేషన్ కోసం హైదరాబాదులోని నానక్ రామ్ గూడా ,లోగల శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులలో పంపించారు. ఈయొక్క వైద్య శిబిరం విజయవంతంకు పూర్తి సాయ సహకారాలు అందించిన మండల నాయకులకు ప్రజలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ మెంబెర్ జంపన్న మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాసేవే మా లక్ష్యం అని ఈ సందర్భంగా అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం ను ములుగు నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు.

వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు,గంగారాం మండల అధ్యక్షులు ఈర్ప సూరన్న,మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్, మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్, సాదిరెడ్డి పెల్లి ఎంపిటిసి ననబోతుల స్వప్న లింగన్న యాదవ్ మొండ్రాయి గూడెం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బంగారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బొందుగులలో బిజెపి పార్టీ సమావేశం



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 15 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో బిజెపి పార్టీ సమావేశం ఆదివారం జరిగింది . ఈ సమావేశంలో బొందుగుల గ్రామంలోని 90, 91, 92, బూతులకు నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. 90వ, బూత్ అధ్యక్షులుగా చాపురం శ్రీశైలం, 91వ, బూత్ అధ్యక్షులుగా పొన్న మైన నాగరాజు, 92వ, భూత్ అధ్యక్షులుగా కోనేటి శ్రీరామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల శాఖ అధ్యక్షులు దాచేపల్లి రాజు పాల్గొని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోండు భగవాన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజం నగేష్, పుట్ట వీరయ్య, ముత్యం రాజు, బాల్ద శ్రీకాంత్, కోనేటి శ్రవణ్, అమరాజ్ శ్రీనివాస్, అమరాజు నరసింహులు, రాజమైన కుమార్, వట్టెం శ్రీకాంత్, కాలూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థి అస్వస్థత పై ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలి

- అధికార పార్టీ తొత్తుగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్
- సమస్యలు బయటపడకుండా టిఆర్ఎస్ ను అడ్డుకున్న ప్రిన్సిపాల్
- టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 15 వుదయం ప్రతినిధి : రాజపేటలోని గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అధికార కాంగ్రెస్ పార్టీ తొత్తుగా వ్యవహరిస్తూ, విద్యార్థుల గురుకుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నేతలను అడ్డుకొని గేటుకు తాళం వేయడం ఎంతవరకు న్యాయమని, కామన్ డైట్ ప్రారంభం సమయంలో విద్యార్థి అస్వస్థతకు బాధ్యత వహించాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ కామన్ డైట్ ప్రారంభించిన సందర్భంగా శనివారం రోజున రాజపేట సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమీకృత భోజనాల పేరిట చేసిన కార్యక్రమంలో అతిథులు వస్తున్న సందర్భంగా అతిథుల పైన పెట్టిన దృష్టి విద్యార్థుల పైన పెట్టకపోవడంతో, హంగు ఆర్భాటాలకు పోయి పిల్లలకు సరైన సమయంలో భోజనం ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ పెద్దల మన్నలను పొందడానికి పిల్లల కడుపు మార్చారన్నారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థి సరైన సమయానికి భోజనం లేక స్పృహ తప్పి పడిపోవడం జరిగిందన్నారు. ఇది చాలా దుర్మార్గమని దీనికి ప్రిన్సిపాల్ సమాధానం చెప్పాలన్నారు . టిఆర్ఎస్ పార్టీ గురుకులాల బాట మొదలుపెట్టడంతో అప్రమత్తమై ఎక్కడ లోపాలు బయట పడతాయనని సందర్శనలకు వచ్చిన టిఆర్ఎస్ నాయకులను గేట్లకు తాళాలు వేసి బయట నుండి పంపించిన రాజపేట ప్రిన్సిపాల్ అధికార పార్టీ తొత్తుగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యను బోధించడంలో దృష్టి పెట్టాలి కానీ.... సమస్యలను తీర్చడానికి వచ్చిన నాయకులను లోనికి రానివ్వకుండా అడ్డుపడడం సరైనది కాదని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గురుకులాలకు మహర్దశ చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య నాయకులు, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, బూరుగు నర్సిరెడ్డి, అంకతి సుదర్శన్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, సురేష్, గజ్జల రాజు, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

# చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 15 వుదయం ప్రతినిధి : చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 115వ, ఉచిత వైద్య, న్యాయ సలహా శిబిరం రాజాపేట మండలం రుద్రవరం గ్రామంలో ఆదివారం జరిగింది. భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ నిర్వహించే పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కుర్రారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జాతీయ వైద్యరత్న అవార్డు గ్రహీత శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ సిహెచ్ రాజ్ కుమార్, జనరల్ ఫిజీషియన్, డయాబెటిస్ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సిహెచ్ అశ్లేష బి డి ఎస్ వైద్యులు ఆధ్వర్యంలో రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా ఇచ్చారు. ఈ అవకాశం కుర్రారం గ్రామ ప్రజలు వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచి పాండవుల లక్ష్మన్, బి. చంద్రయ్య, బూర్గు రమేష్, కే. అంజిరెడ్డి, బి. శ్రీనివాస్ బి. రవీందర్ రెడ్డి, బి. భాస్కర్, ఐలయ్య, మల్లయ్య తదితరులున్నారు.

## బాసరలో ఘనంగా దత్త జయంతి వేడుకలు



బాసర డిసెంబర్ 15 ( వుదయం ప్రతినిధి) బాసరలో ఆదివారం రోజున దత్తాత్రేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా స్వామి వారి మూల విరాట్ అయిన స్వామి వారికి ఆలయ సిబ్బంది మరియు బాసర గ్రామస్తులు ఆధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. 12 గంటలకు ఊయల వేసి దత్త జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం గ్రామస్తులు ఆధ్వర్యంలో పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత అయుబ్ ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ క్యాంప్

### డాక్టర్ కూరపాటి వైద్య బృందంతో ప్రతి ఆదివారం స్లం ఏరియాలలో మెడికల్ క్యాంపు




వరంగల్, డిసెంబర్ 15(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 36 వ డివిజన్ లో ముక్తి పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో డా : కూరపాటి రమేష్ ఆదివారం రోజున ఒక స్లం ఏరియా లో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంను వరంగల్ జిల్లా మైనారిటీ నాయకులు మొహమ్మద్ అయూబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత అయూబ్ మాట్లాడుతూ ఇలాంటి హెల్త్ క్యాంప్ ద్వారా బీద పెద వారికీ లాభం జరుగుతుందనీ చెప్పారు. డివిజన్ లోని ప్రజలు ఉపయోగించు కోవాలనీ కోరారు. మంచి కార్యక్రమం చేపట్టిన డాక్టర్ కూరపాటి దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రతి డివిజన్ లో ఏర్పాటు చేయాలని డాక్టర్ కూరపాటి రమేష్ దంపతులకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతల్ ప్రాంతానికి చెందిన మాజీ కోఆప్షన్ నెంబర్ చాంద్, డివిజన్ అధ్యక్షులు సుయలు, సీనియర్ నాయకులు తజములు, అంజాద్, జమాదిస్లామీ అధ్యక్షులుఅలీమ్, జావీద్ డా : సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేస్తాం...



కోరుట్ల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) కుల సంఘ సభ్యులందరి సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని కోరుట్ల పట్టణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు ఈనెల 8 ఆదివారం రోజున సంఘ ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగింది ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా పొట్ట లక్ష్మణ్ ఎన్నికయ్యారు ఉపాధ్యక్షునిగా గురుమంతుల సత్తయ్య ప్రధాన కార్యదర్శిగా బలిజ సంతోష్ కుమార్ కోశాధికారిగా సామల వేణుగోపాల్ సహాయ కార్యదర్శిగా కండ్లే మైకల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం సంఘ భవనంలో ఎన్నికల్లో ఎన్నికైన వారిని ఎన్నికల కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారాన్ని చేయించారు అనంతరం వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం సంఘ సభ్యులందర్నీ కలుపుకొని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు గతంలో జరిగిన అభివృద్ధికి దీటుగా తాము అభివృద్ధి చేస్తామన్నారు తాము చేసే అభివృద్ధి పనులకు సంఘ సభ్యులతో పాటు వివిధ పార్టీల నాయకుల సహకారం తీసుకుంటామన్నారు ఈకార్యక్రమంలో ఎన్నికల అధికారులు పసుల కృష్ణ ప్రసాద్ దామ కొండయ్య పసుల చిన్నయ్య మగ్గిడి వెంకటి కండ్లే గంగారాం సంఘ నాయకులు బలిజ రాజారెడ్డి ఉయ్యాల శోభన్ దామ రాజేష్ కోడిపల్లి సురేష్ సామల రాజనర్సయ్య పొట్ట దేవదాస్ ఉయ్యాల శేఖర్ ఎడ్ల ప్రభాకర్ మేకల మహేష్ కండ్లే నరేష్ సామల సత్యం దామ శ్రీనివాస్ కండ్లే రాజేష్ దామ శ్రావణ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మలక్ పేట బ్రేయిలి పార్కులో ఘనంగా వికలాంగుల దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ డిసెంబర్ 15: ప్రపంచ వికలాంగుల దినోత్సవం,మాస ఉత్సవాలలో భాగంగా ఫెడ్ ఆధ్వర్యంలో మలక్ పేట లూయిస్ బ్రేయిలి పార్కులో వికలాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాస్ అత్వాలే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిన్ పార్క్ లోని ప్రతిమకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కంప్యూటర్, యోగా, బెయిలీ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఆయనకు పలు సంఘాల నాయకులు సికింద్రాబాద్ లో నిర్వహించబడుతున్న అందుల ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని బోయిన్పల్లి లో ఉన్న జాతీయ మానసిక వికలాంగుల సంస్థ లో కలపాలని మంత్రికి విన్నవించారు.

# గడ్డం స్వామిదాసుకు ఎల్వోసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



భూపాలపల్లి, డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) : భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన గడ్డం స్వామిదానుకు రూ.2,50,000/- విలువైన ఎల్వోసీ చెక్కును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు.

స్వామిదాసు గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, చికిత్స నిమిత్తం వారికి ప్రభుత్వం నుండి విడుదలైన చెక్కును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఎల్వోసి ద్వారా ప్రాణదానం చేస్తున్నాయని అన్నారు. దరఖాస్తు చేసుకున్న కొద్దిగంటల్లోనే ఎల్వోసితో చికిత్స సహాయం పొందుతున్నారన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా....

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



కోదాడ రూరల్ డిసెంబర్ 15(వుదయం) : నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ, తొగర్రాయి కాపుగల్లు, చిమిర్యాల, మంగలి తండ గ్రామాల్లో సుమారు నాలుగున్నర కోట్లతో చేపట్టిన ఆర్ అండ్ బి రోడ్లు గ్రామ పంచాయతీ భవనం శంకుస్థాపన, సొసైటీ గోడౌన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం అధిక నిధులు మంజూరు చేయిస్తానన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు సమకూర్చి నియోజకవర్గం అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్రావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, కొండ సైదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, సతీష్, పిఎసిఎస్ చైర్మన్లు, సూర్యం, కొత్త రఘుపతి, మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 17న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి



కొత్తగూడ డిసెంబర్ 15(వుదయం ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12వేల గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న హైదరాబాదులో జరుగు మహాధర్నాలో జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవిలి అన్నారు. ఆదివారం కొత్తగూడ మండల కేంద్రం లో జీపీ కార్మికులతో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా అయన హాజరినారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను విస్మరించిందని ఆరోపించారు. సంవత్సరకాలంగా ప్రజా పరిపాలన సాగించామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల మొదటి తారీకున గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. పెరిగిన జనాభా దృష్టిలో పెట్టుకొని అదనపు సిబ్బందిని నియమించి పని భారాన్ని తగ్గించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రతి కార్మికుడికి పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రవి డిమాండ్ చేశారు. ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులకు డిమాండ్లను వినతిపత్ర రూపంలో తెలియజేశామని డిసెంబర్ 17 తర్వాత ప్రభుత్వం స్పందించకపోతే కార్మిక వర్గం కఠినమైన నిర్ణయం తీసుకోక తప్పదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో టీ యూ సి ఐ జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు ప్రసంగిస్తూ మహబూబాబాద్ జిల్లా నుండి గ్రామపంచాయతీ కార్మికులు అత్యధిక సంఖ్యలో ఈ ధర్నా కు కావాలని కోరారు. బానోతూ అశోక్,మిడతపల్లి రవి, మల్యాల బిక్షపతి, చిర్రబోయిన కుమారస్వామి, చిర్రబోయినరవి,సోల్లేటి కవితచింత యాకయ్య, చింత సంజీవ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు

### - వర్ధంతి సభలో మంత్రి వాసంశెట్టి సుభాష్

### - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బ్యూరో బోడపాటి వరప్రసాద్



ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి, తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అమరుడై మహాపురుషుడుగా చరిత్రలో నిలిచి పోయారని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. పొట్టి శ్రీరాములు 72 వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం లోని ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంత్రి సుభాష్ ఆదివారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన శ్రీరాములు మహాత్మా గాంధీ బోధించిన సత్య%శీ%, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొసం కృషిచేసిన మహనీయుడుగా అభి వర్ణించారు. అయన వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆత్మార్పణ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు కడు పేదరికంలో జన్మించారని, ఆయన దండి సత్యాగ్రహ సమయంలో గాంధీజీ ప్రభావంతో స్వాతంత్ర్య సమరంలో పాల్గొని పలుమార్లు జైలుకెళ్లిన దేశ భక్తుడు అని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొంటూనే ఖాదీ ప్రచారం, హిందూ-ముస్లిం ఐక్యత, రెల్లి కార్మికుల సమస్యలు, మద్యపాన నిర్మూలన, జైళ్ల సంస్కరణలు, విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం శ్రమించారన్నారు. నేడు తెలుగు రాష్ట్రంతో పాటు భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు మూలకారకుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆ మహనీయుని పోరాటపటిమ, ఆదర్శ భావాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అఖండ భారత ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు మరువలేనివి



కరీంనగర్,డిసెంబర్15(వుదయం ప్రతినిధి): మాజీ ఉప ప్రధాని, దేశ తొలి హెూం శాఖా మంత్రి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు , ఉక్కుమనిషి, భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ అఖండ భారతావని ఐక్యత కోసం పాటుబడ్డ నిజమైన దేశభక్తుడని ఆయన చేసిన సేవలు మరువలేనివని, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఘనంగా నివాళులు అర్పించారు. నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్త కల్పించిన ధీరుడు, బ్రిటీష్వర్లను ఎదురించిన స్వాతంత్ర సమరసేనాని దేశంలో 550 కి పైగా ఉన్న సంస్థానాలను విలీనం చేసి దేశం ఐక్యత కోసం పాటుబడ్డ సిసలైన దేశ భక్తుడు వల్లభాయ్ పటేల్ అని రామారావు కొనియాడారు. అలాగే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు, ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగ నిరతి సేవలు మరువలేనివని. తెలుగు వారి ప్రతిష్ట కోసం, సంకల్ప సిద్ధి కోసం ప్రాణ త్యాగం చేసి అమరజీవి గా నిలిచిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ఆయన ప్రాణ త్యాగ ఉద్యమ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొంటూ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా పోలాడి రామారావు ఘనంగా నివాళులు అర్పించారు . షెడ్యూల్డ్ కులాల వారి హక్కుల కోసం పొట్టి శ్రీరాములు పోరాడారని తెలిపారు సమాఖ్య కార్యాలయంలో ఆదివారం సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించినట్లు పోలాడి రామారావు తెలిపారు.

# చలి మంటలు వద్దు మందపు దుస్తులే ముద్దు



రాయపర్తి డిసెంబర్ 15( వుదయం ప్రతినిధి ): రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రత చలి పులిని ఎదురుకోవడానికి ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు ఈ సందర్భంగా పర్యావరణ ఉద్యమకారులు రావుల భాస్కరరావు ప్రజల్లో చలిమంటలు కాగుతున్న వారికి అవగాహన కల్పిస్తూ చలిమంటలు కాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని ఊపిరితిత్తుల వ్యాధులు అస్తమా మైగ్రేన్ రక్తపోటు రక్తంలో ఆక్సిజన్ లోటు ఏర్పడుతుందని తద్వారా అవయవాలపై ఒత్తిడి పడుతుందని మనిషి జీవనశైలి మారుతుందని తెలిపారు. మరికొందరు చలిమంటల్లో పాత టైర్లు పాలిథిన్ కవర్లు పాలిథిన్ పెట్ బాటిల్స్ ప్లాస్టిక్ వస్తువులను వినియోగించి మంటల్లో వేస్తూ చలిని పోలిని ఎదుర్కొనే ప్రయత్నం చేస్తుండడం వల్ల అనేక రకాలైన కార్బన్ సమ్మేళనాలు విషపూరిత వాయువులు విడుదలవుతాయని దీనివల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు చర్మ సంబంధిత సమస్యలు మానసిక సమస్యలు ఏర్పడతాయని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు .దీనికి ప్రత్యామ్నాయంగా మందాపు దుస్తులే వాడాలని తలకు టోపీ చేతులకు చేతి తొడుగులు వాడాలని మందపు దుస్తులు వాడి చలి పులిని ఎదుర్కోవాలని తెలిపారు. పాత టైర్లు ప్లాస్టిక్ కవర్లు పేపర్లు బాటిల్స్ కాల్చడం వాతావరణం లో విషపూరిత వాయువు రావుల భాస్కరావు పేర్కొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా జూనియర్ బాలుర.బాలికలకబడ్డీ జట్లు ఎంపికలు

### ముఖ్యఅతిథిగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



కల్వకుర్తి న్యూస్ 15 వుదయం ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు సి బి ఎం కళాశాల క్రీడా మైదానంలో నాగర్ కర్నూల్ జిల్లా జూనియర్ బాలుర మరియు బాలికలకబడ్డీ జట్లు ఎంపికలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం జనార్దన్ రెడ్డి స్థానిక ఎస్సై మాధవ రెడ్డి డివైస్ ఓ సీతారాం నాయక్ గారు ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని సెలక్షన్స్ ని ప్రారంభించారు ఈ సెలక్షన్స్ లో78 మంది బాలురు 65 మంది బాలికలు పాల్గొనడం జరిగినది ఈ పాల్గొన్న క్రీడాకారుల నుండి 18 మంది బాలురలని 18 మంది బాలికలను క్యాంపుకు ఎంపిక చేయడం జరిగినది వారం రోజులు జరిగే ఈ క్యాంపులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరుగుతుంది ఇక్కడ ఎంపికైన బాలురు ఈనెల27 తేదీ నుండి 30వ తేదీ వరకు జనగామలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ చాంపియన్ షిప్ లో పాల్గొంటారు బాలికలు హైదరాబాదులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సెంటర్ లో జరిగే కబడ్డీ చాంపియన్ షిప్ లో పాల్గొంటారని జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ప్రకాష్ రమేష్ మోహన్ లాల్ భారతి కబడ్డీ కోచ్ గణేష్ వ్యాయామ ఉపాధ్యాయులు వినయ్ కుమార్ గౌడ్ సరస్వతి బాల శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో వేదిక కూలి తప్పిన పెను ప్రమాదం

అమరావతి డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీ : ఏపీలోని కాకినాడలో వేదిక కూలి పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి నష్టం జరుగలేదు. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా) చైర్మన్గా జనసేనకు చెందిన తుమ్మలబాబును ప్రభుత్వం నామినేట్ చేసింది. ఆదివారం పదవి ప్రమాణం స్వీకారం ఏర్పాటు సందర్భంగా అధికారులు వేదికను ఏర్పాటు చేశారు. ఈ వేదికపై చైర్మన్తో పాటు టీడీపీ సీనియర్ నాయకుడు. మాజీ మంత్రి యనమాల రామకృష్ణ , మరో నేత పంతం నానాజీతో పాటు పరిమితికి మించి వేదికపై వచ్చారు.

# ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



పరకాల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం బొచ్చు ప్రశాంత్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన గ్రామ కమిటీ నిర్మాణంలో భాగంగా పరకాల మండల కమిటీ నిర్మాణం కోసం ఈ నెల 18న బుధవారం రోజున పరకాల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల నూతన కమిటీని ఏర్పాటు చేయడం కోసం ముఖ్య కార్యకర్త లను ఉద్దేశించి మాట్లాడుతూ మాలల కొమ్ముకాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రూప్ తో నోటిఫికేషన్ లో బత్తిని వర్గీకరణ అమలు తర్వాతే నిర్వహించాలని లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎలక్షన్లలో మాదిగలు కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ వివిధ గ్రామల కామారెడ్డి పల్లె లక్ష్మీపురం నాగారం పైడిపల్లి పోచారం వెల్లంపల్లి గ్రామాల నాయకులు మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు రేణిగుంట్ల శివ కుమార్ మాదిగ మాదిగ బొమ్మ కంటి శంకర్ మాదిగ పెండల శోభన్ మాదిగ కొయ్యడ రఘుపతి మాదిగ మంగళపల్లి కుమార్ మాదిగ పెండల చంద్రమౌళి తిక్క శ్రీను శంకర్ మాదిగ బొచ్చు విక్రమ్ మాదిగ మాదిగ తిక్క దిలీప్ మాదిగ తిక్క రఘు మాదిగ ఒంటేరు భరత్ మాదిగలు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ నాన్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఒకే డైట్, ఒకే మెనూ అమలు చేయాలి

### అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలి: స్టేట్ టీచర్స్ యూనియన్

జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15( వుదయం ): రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో నిర్వహించబడుతున్న అన్ని రకాల రెసిడెన్షియల్ , నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో సైతం డైట్ చార్జీలు , మెనూ ఓకేలా అమలు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జగిత్యాల జిల్లా శాఖ ప్రభుత్వాన్ని కోరింది. స్థానిక విద్యానగర్ లోని ఎస్టీయు భవన్లో ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ , బైరం హరికిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల%శీ%దర్ని రాష్ట్ర ప్రభుత్వం తారతమ్యాలు లేకుండా తన బిడ్డల్లా ఒకేలా పరిగణించాలని, ప్రభుత్వం తన ఆధీనంలో విద్యార్థి ఎక్కడ చదివినా తన విద్యార్థిగానే భావించాలన్నారు. సాంఘిక సంక్షేమ , మైనారిటీ, మోడల్, కేజీబీవీ తదితర హాస్టల్లో ఒకలా , వీటికి భిన్నంగా నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలో మరోలా వేరువేరుగా డైట్ చార్జీలు, మెనూ పాటించడం వల్ల విద్యార్థుల మధ్య అనేక అంతరాలు ఏర్పడి విద్యా ప్రమాణాల మీద ప్రభావం చూపుతున్నాయన్నారు. ప్రభుత్వం కేవలం రెసిడెన్షియల్ పాఠశాలలనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కూడా కృషి చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా , స్థానిక అనుకూల లభ్యతను దృష్టిలో ఉంచుకొని డైట్ చార్జీలు , మెనూ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైతం ఉదయం అల్పాహారం, పాలు అందించాలని, అలాగే మధ్యాహ్న భోజన నిర్వాహణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, ఉపాధ్యాయుల ప్రమేయం లేని పర్యవేక్షణ విధానం ఉండాలని కోరారు. అన్ని ప్రభుత్వ పాఠశాలను సమీర్ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని కోరారు. పరీక్ష ఆధారంగా ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ ప్రక్రియ చేపట్ట వద్దని ప్రభుత్వం ఒకవైపు నిబంధన విధిస్తూ... మరొకవైపు పరీక్ష ఆధారంగానే వివిధ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకోవడం వల్ల రెసిడెన్షియల్ , నాన్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల మధ్య తీవ్ర తారతమ్యానికి ప్రభుత్వమే బీజం వేస్తున్నదని తప్పు పట్టారు. కులాలు, మతాల పేరుతో వేర్వేరు పాఠశాలల ఏర్పాటు విధానానికి స్వస్తి పలికి , ఒకే దేశం ఒకే విద్యా విధానం రావాలని, కామన్ స్కూల్ విద్యా విధానం ద్వారా విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేకల ప్రవీణ్, జిల్లా నాయకులు మురళి, తిరుపతి చారి, రాజేశం నంద్యా నాయక్ , వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండెల నరేష్, విద్యామని కృష్ణ, దశరథ్ రెడ్డి, రాజేష్, గంగాధర్ , తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.




# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

### పరీక్షా కేంద్రాలని తనిఖీ చేసిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి



హనుమకొండ డిసెంబర్ 15(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ హనుమకొండ జిల్లా లో ఆదివారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఆదివారం ఎస్.ఆర్. ప్రైమ్ స్కూలు, కళాశాల, వరంగల్ పబ్లిక్ స్కూల్, మాస్టర్ జి డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో గల పరీక్షల కేంద్రాలను సందర్శించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు ( ఓ ఎం ఆర్) పత్రాలను జాగ్రత్త గా భద్రపరచాలని, సిబ్బంది అంతా పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తం గా ఉండాలి అని ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్షకు హనుమకొండ జిల్లాలో మొత్తం 33006 మంది అభ్యర్థులకు గాను 16312 మంది హాజరు కాగా 16694 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# తిరువంట పడి సత్రం ప్రారంభం



మేళ్లచెరువు/ హుజూర్నగర్, డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి):తిరువంట పడి సత్రం ప్రారంభం మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ భూనీల వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు నూతనంగా నిర్మించబడిన తిరు వంట పడి నిర్మాణము నూతన భవనం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.దైవ కార్యాక్రమాలకు సహకారం అందించిన వారందరికీ ఆలయ కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి సరస్వతి రెడ్డి దంపతులు, విజయశంకర్,-నాగేశ్వరి దంపతులు, డా.బ్రహ్మారెడ్డి దంపతులు కాకునూరు భాస్కర్ రెడ్డి, కాకునూరి జనార్దన్ రెడ్డి అనుమల రామారావు, కొప్పురావూరి శంభమ్మ శంభయ్య కుమారులు కుటుంబ సభ్యులు 500001రూపాయల విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పూర్ణయ్య, సుబ్రహ్మణ్యం, పసుపులేటి కనకయ్య దంపతులు, పోశం వెంకట్ రెడ్డి దంపతులు పాల్గొనడం జరిగినది. వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, భానుశర్మ, ప్రసాదు,రంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

# పలు కార్మిక సమస్యల అంశాలపై సంతకాల సేకరణ

## -ముఖ్యమంత్రికి సంతకాల సేకరణలో కార్మికులంతా పాల్గొనండి - సిఐటియుసి





రామకృష్ణాపూర్ /డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి): రామకృష్ణాపూర్ లోని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసులో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, రాజేందర్ లు కార్యకర్తలతో సమావేశంలో మాట్లాడారు.ఎన్నో రోజులుగా సొంతింటి కల, ఐటి మాఫీ మారుపేరులో అంశాలపై సిఐటియు కల్పించిన అవగాహనతో ఎన్నికలలో అన్ని యూనియన్లు ఈ అంశాలపై మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని అన్నారు. కోల్ బెల్ట్ ఎంఎల్ఏలు ముఖ్యమంత్రి సైతం ఈ అంశాల మీద స్పందించడం జరిగిందని ఇప్పుడు వీటిని నెరవేర్చే విధంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని, కార్మికులు అందరూ దీనిలో ప్రత్యక్షంగా పాలుపంచుకోవాలని వారు కార్మికులకు పిలుపునిస్తూ వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగినది. ముఖ్యంగా రిటైర్డ్ అయినా,అవబోతున్న కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేయకుండా ఎవరికోటరు వారికే వస్తుందని ఆశగా ఎదురు చూస్తూ, గ్రాట్యూటి తీసుకోకుండా ఉండడం మూలంగా నష్టపోతున్నారని, మరికొందరైతే వచ్చిన డబ్బులతో ఇల్లు కూడా కట్టుకోలేకపోతున్నారని, కార్మికులు చివరి మూడు నెలలు ఆదాయపన్నుతో సగం జీతాలు ఐటీ పేరుపై కోల్పోతున్నందున ఈ రెండు సమస్యలను సొంతింటి కలను నెరవేర్చడం ద్వారా మంగళం పాడవచ్చునని తెలిపారు.అలాగే మారుపేర్ల సమస్యను సైతం పరిష్కరించి విజిలెన్స్ పేరుతో పెండింగ్లో ఉన్న కేసులన్నింటికి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామస్వామి, ఐలయ్య, వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ భేతి.భరత్, కాసిపేట 2 అసిస్టెంట్ ఫిట్ ధనిశెట్టి సురేష్ ఏరియా ఆర్గనైజర్ లు ఆదర్శ్, చైతన్య రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

# ఐ న్యూస్ రిపోర్ట్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి: బోడ సునీల్ మాదిగ



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 15, (వుదయం ప్రతినిధి): నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై "ఐ" న్యూస్ నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కిరణ్ కుమార్ రెడ్డి వరకాంతం "మా పార్టీలో మీ పెత్తనం ఏందిరా బై'' అని సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రచారం చేయడం ఎమ్మెల్యేను కించపరచడమే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ అన్నాడు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గోడ సునీల్ మాట్లాడుతూ..

కిరణ్ కుమార్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకో, వేముల వీరేశంపై చిల్లర వార్తలు ప్రసారం చేస్తే ఊరుకునేది లేదని,

ఐ న్యూస్ ముసుగులో దళిత ప్రజా ప్రతినిధులను, అధికారులను అవమానించే బుద్ధిలని మార్చుకోవాలని , బేషరతుగా ఎమ్మెల్యే

వేముల వీరేషానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బట్ట శ్రీనివాస్ మాదిగ, కారుపాటి అంబేద్కర్ మాదిగ,సిరిపంగి పరమేష్ మాదిగ యస్.సి సెల్ మండల అధ్యక్షుడు బోడ అరుణ్, తోటకూరి పరిశురాములు, మాచర్ల ప్రతాప్,మందుల అజయ్, గుండ్లపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 22న ఎలుకతుర్తి మండలంల 99 వ వార్షికోత్సవాలు..



ఎల్కతుర్తి డిసెంబర్ 15(వుదయం ప్రతి నిది) : సి.పి.ఐ. మండల కౌన్సిల్ సమావేశానికి మరిపల్లి తిరుమల అధ్యక్షతన జరిగింది ఈ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ ఏ జెండాలోని అంశాలు మండలంలోని గ్రామాల సభ్యత్వం మరియు గ్రామ శాఖల సమావేశాలు జరిపి మండలంలోని సభ్యత్వం పూర్తి చేసి మండల మహాసభ జరపాలి అదేవిధంగా డిసెంబర్ 22 ఎల్కతుర్తి మండలంలో 99వ వార్షికోత్సవాలు ఘనంగా జరపాలి అదేవిధంగా అనుమకొండ పార్టీ ఆఫీసు లో డిసెంబర్ 27న జరిగే పార్టీ వార్షికోత్సవలకు ఎర్ర చుక్క ఎర్ర చీరలు ధరించి వార్షికోత్సవలకు హాజరుకావాలని ఆయనే అన్నారు అదేవిధంగా డిసెంబర్ 30 నల్లగొండలో జరిగే శత జయంతి ఉత్సవాలకు ఎలుకతుర్తి మండలం నుండి 50 మందికి తగ్గకుండా రావాలని ఆయన అన్నారు బిజెపి అనుసరిస్తున్న జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య సమైక్య విధానానికి గొడ్డలి పెట్టు ఆయన అన్నారు ఎలుకతుర్తి మండలంలోని సూరారం భూ పోరాట కేంద్రంలో ఇండ్ల స్థలాలు మరియు ఇండ్లు ఇప్పిచ్చేదాకా పోరాటం ఉధృతం చేస్తావని ప్రభుత్వాన్ని కోరినారు అనంతరం సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు రాములు కమిటీ ఆయనకు సభ్యత్వం అందించినారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామర వెంకటరమణ ఆరెపల్లి చంద్రమౌళి నిమ్మల మనోహర్ గడ్డం రాజ్ నర్సు బొంత మల్లయ్య పొన్నగంటి అశోక్ రావు కర్ర రాజు జూపాక రవీందర్ వేముల కుమారస్వామి ఇంజాలా పోశయ్య పెండ్యాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# కొడుకులకు కోడళ్ళకు కౌన్సిలింగ్...



కోరుట్ల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ బాగోగులు చుసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు ఆ కొడుకులు కోడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించి తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురి చేస్తే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని మాయ మాటలతో బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు జిల్లా కేంద్రానికి చెందిన కురపటి బుచ్చమ్మను ఆమె పెద్ద కుమారుడు పెద్ద కోడలు చిన్న కొడుకు చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో నివసిస్తున్న వృద్ధ తల్లిదండ్రులు రామేటి పోశెట్టి సులోచన లను జగిత్యాల లోనే వివిధ వృత్తులు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని జిల్లా కేంద్రానికే చెందిన జాడిమల్ల కమలమ్మను ఆమె ఇద్దరు కూతుళ్లు పోషించడం లేదనే కారణంగా సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం వి ప్రకాశ్ రావు బొల్లం విజయ్ కరుణ ఎండి యాకూబ్ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు కోడళ్లకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని లేకుంటే తమపై చట్ట ప్రకారం ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని స్టాంపు కాగితం పై ఒప్పంద పత్రం నోటరీ ధ్రువీకరణతో రాసిచ్చారు

# దత్త జయంతి సందర్భంగా సాయిభోజన్, దుప్పట్ల పంపిణీ



బెల్లంపల్లి, డిసెంబరు15 (వుదయం ప్రతినిధి): దత్తాత్రేయుడి ఐదవ అవతారం అయిన శ్రీ షిర్డీ సాయిబాబా వారి ఆశీస్సులతో శ్రీ దత్త జయంతి సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాని పేట మండలం తిర్మలాపూర్ గ్రామంలో ఆదివారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గిరిజనులకు, అన్నార్తులకు సాయి భోజన్ లో భాగంగా ఆహారం పంపిణీ చేసి అనంతరం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ ,నల్ల శ్రీనివాస్ , గోనె శ్రీనివాస్ ,సేవకులు కోలా గోపాల్, జక్కం ఉ షశ్రీ, అంకతి అరుణ్, గుర్రాల వెంకటేష్, రోహిత్, ఎండి యూసుఫ్, కుదిరే రాజమల్లు డాక్టర్ పేరం రమేష్ గ్రామ పటేల్ టేకం శ్రీనివాస్, టేకం శంకర్. మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20 21వ CM కప్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తైక్వాండో టోర్నమెంట్



కల్వకుర్తి డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) ఈనెల 20, 21 న కల్వకుర్తి పట్టణంలో సీఎం కప్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టైక్వాండో గవర్నమెంట్ ఎంపిక నిర్వహిస్తున్నట్లు - ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఒలంపిక్ చీఫ్ ప్యాట్రన్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ , కల్వకుర్తి స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా ఈ సిఎం కప్పును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి వారికి క్రీడలపరంగా, ఆర్థికంగా ప్రోత్సహిస్తామని తెలియజేశారు. మాస్టర్ ఉమ్మడి జిల్లా ఒలంపిక్ జాయింట్ సెక్రెటరీ స్టేట్ తైక్వాండో సెక్రటరీ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయిలో సెలక్షన్ అయిన క్రీడాకారులకు ఈనెల 31,1,2 న రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రైజ్ మనీతో పాటు, భవిష్యత్తులో మెరుగైన ప్రతిభను కనబరుచుటకు సీఎం కప్పు ద్వారా ఆర్థికంగా ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు

# ఘనంగా అయ్యప్ప పడిపూజ

## వెల్లిదే ప్రదీప్ శాస్త్రి వేదమంత్రాలతో పడిపూజ



వరంగల్, డిసెంబర్ 15(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ నగరంలోని రైల్వే గేట్ శాంతినగర్ లో ఆదివారం రోజున కోరే కుమారస్వామి బ్రదర్స్ నివాసంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు 250 పైగా అయ్యప్ప స్వాములు పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ భజన చేశారు. దీంతో రైల్వే గేట్ ప్రాంతం అంతా అయ్యప్ప నామస్మరణతో దద్దరిల్లింది. ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో గురు స్వామి కొల్లూరి యోగానంద్ పాటలు పాడుతూ స్వాములను భక్తులను ఆకట్టుకున్నారు. ఈ పడిపూజ కార్యక్రమాన్ని గురు స్వామి వెల్దే ప్రదీప్ శాస్త్రి ఆధ్వర్యంలో వేదమంత్రాల తో పడిపూజ అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కోరే కుమారస్వామి, వెంకటస్వామి రవీందర్, కంచ సారయ్య కళ్యాణ్ కె కుమారస్వామి భాగ్యలక్ష్మి కామ్లేష్ కనిష్క్ వేదా కంచ సారయ్య మండల రవి, గురుస్వామి కంచ మల్లయ్య, మండల నరసింహారాములు కొంగొండి రమేష్ , దుర్గి భార్గవ్ నంద రమేష్ అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్.



బయ్యారం(వుదయం ప్రతినిధి)డిసెంబర్ 15 : ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని శనివారం బయ్యారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎజెండాగా తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సమరశీల పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని, దాంట్లో భాగంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించుకోవడం కోసం ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సూర్య ప్రకాష్ తెలిపారు.అదే విధంగా రాష్ట్రంలో రోజు రోజుకు విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోతుందని,ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థుల బతుకులు తెల్లారుతున్నాయని, హాస్టల్లో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు... దాంతో పాటు పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు బానోతు సింహాద్రి, మండల నాయకులు లోకేష్, వినయ్, అఖిల్, తరుణ్, అజయ్, మురళి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు, ఇంటి స్థలం కోల్పోయిన బాధితులకు డబల్ బెడ్రూమ్ ఇల్లు కేటాయించి ఆదుకోవాలి..



భద్రాచలం డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి): భద్రాచలం గ్రామపంచాయతీ కి ఇంటి పన్ను చెల్లిస్తు సొంత ఇల్లు కోల్పోయిన మాకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వండి అంటూ ఆదివారం

స్థానిక రాజీవ్ నగర్ వాసులు డబుల్ బెడ్రూం ఇండ్ల ముందు వంట వార్పు కార్యక్రమం చేస్తు మా ఇల్లు మాకు ఇవ్వాలని ప్రభుత్వాన్నీ వేడుకున్నారు. భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం వెనుక రాజీవ్ కాలనీ,(మనుబోతుల చెరువు) ప్రాంతంలో గత ఇరవై సంవత్సరాల నుంచి నివసిస్తున్న 16 కుటుంబాల ఇల్లు, ఇంటి స్థలాన్ని ప్రభుత్వ అధికారులు బలవంతంగా ఖాళీ చేయించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించడం జరిగిందని నిర్మాణం జరిగిన తర్వాత మీ అందరికీ ఈ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని అప్పటి తహశీల్దార్ శ్రీనివాస్ హామి ఇచ్చారని, కానీ ఇప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాకు కాకుండా ఇతరులకు ఈ డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించి మాకు నిలువ నిడలేకు చేశారని బాధితులు ఆవేద వ్యక్తం చేశారు. ఇల్లు, ఇంటి స్థలం కోల్పోయిన బాధితుల మైన మాకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని నిరుపేదలమైన మా కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఇల్లు కోల్పోయిన మేము అనేక సంవత్సరాలుగా అద్దెలు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. మేము అనేకసార్లు ప్రభుత్వ కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకున్నమని, ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు అనేకసార్లు మాకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీలు ఇచ్చి మోసం చేశారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రజా ప్రభుత్వ నాయకులు స్పందించి మాకు ఇస్తానన్న డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని లేనిపక్షంలో ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థలం ఇల్లు కోల్పోయిన బాధితులు బంటు రామకృష్ణ, తోట కళావతి, ఎస్ కే ఇమాంబి, షేక్ అలీమా, బాసిపోయిన సావిత్రి, తిరువీధుల లక్ష్మి, కొత్తపల్లి సావిత్రి, గొల్ల వెంకటలక్ష్మి, వెట్టి చిలకమ్మా, గోల వీరమ్మ, గంజి గంగమ్మ, ఎల్లబోయిన నాగమణి, ఆనంగి రమణ, రాణి, సామాజిక ప్రజా ఉద్యమ నాయకులు అలవాల రాజా పెరియార్ మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, గంజి శ్రీను, గోల లక్ష్మణరావు, శంకర్, చిట్టెమ్మ, శంకర్ తదితర స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దళిత సాహిత్య సాంస్కృతిక రాజకీయ చైతన్య పతాకం

## తెలుగు సాహిత్యాన్ని అంబేద్కరిజం వైపు మలిపిన మార్గదర్శి గుంటూరు లక్ష్మీనరసయ్య

## హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవిసంగమం వ్యవస్థాపకులు డాక్టర్ కవి యాకుబ్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 15(వుదయం ప్రతినిధి): దళిత సాహిత్య సాంస్కృతిక చైతన్య రాజకీయ పతాకం, తెలుగు సాహిత్యాన్ని అంబేద్కరిజం వైపు మలిపిన లక్ష్మీ నరసయ్య గొప్ప మార్గదర్శి అని హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి యాకుబ్ అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశపు హాల్లో ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కార కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి వనపట్ల సుబ్బయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులందరూ అమ్మ మశమ్మ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్యకు మశమ్మ స్మారక పురస్కారం ప్రదానం చేశారు. పురస్కారం కింద 20,000 నగదు,మెమొంటో, ప్రశంసాపత్రం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవి యాకూబ్ మాట్లాడుతూ గుంటూరు లక్ష్మీ నరసయ్య జీవితమంతా దళిత బహుజన సాహిత్యానికీ అంకితం చేశారని అన్నారు. చిక్కనవుతున్న పాట, పదునెక్కిన పాట కవితా సంకలనాలతో సాహిత్యాన్ని అంబేద్కరిజం వైపు మళ్ళించిన దార్శనికుడని,కవిత్వ నిర్మాణ పద్దతులతో నూతన కవులకు వారదై విశేషకృషిచేశారని అన్నారు. విమర్శకునిగా కవిత్వ నిర్మాణ పద్దతులు,సాహిత్య కళా విమర్శ. దళిత సాహిత్యం-తాత్త్విక దృక్పథం తదితర పుస్తకాలు రాశారని అన్నారు.

ఆయన ప్రతి అక్షరం సమాజానికి వెలుగు బహుజన దార్శనికత సమానత్వానికి ఆకాశం! వేల ప్రశ్నల చురకత్తి.బహుజన చూపు అనేక ఆలోచనల సిద్ధాంతం సామాజిక ఆశయాల ఇంద్రధనుస్సని, ఎదనిండా పూలే అంబేద్కరిజాన్ని నింపుకొని తుమ్మెదలను సామాజిక బాటమలిపే బహుజన సిద్ధుడు. కార్మిక కర్షకుల జెండగా పీడిత తాడితులకు అండగా దళితబహుజనులకు గుండెగా రాజ్యాధికార ఎజెండను నీలిజెండగా నాటిన ధిక్కారమని అన్నారు.

ప్రదాన వక్త కోయి కోటేశ్వర్ రావు మాట్లాడుతూ తొంభైవ దశకంలో ప్రారంభమైన సాహిత్య నడక ,ఒక ప్రవహమై సాగింది.. స్త్రీ,దళిత, బహుజన ఉద్యమాలలో ఆయన పాత్ర అమోఘమని,ఆయన కవిత్వ నిర్మాణ పద్దతులు కవులకు ఎప్పటికి మార్గదర్శనమే. పీడితుల పక్షాన మొదటి నుండి ఆయన స్వరం, పదం, పాదం కదులుతూనే ఉంటాయి. ఏ మూల ఒక్క కొత్త కవితా వాక్యం కనబడిన, వినబడినా ముచ్చటపడతాడు. వ్యాసమై హత్తుకుంటాడు. ప్రతి సోమవారం కవిసంగమంలో తన వ్యాసం ద్వారా మనల్ని అప్డేట్ చేస్తున్న వారి కృషి అమోఘం. విమర్శకుడిగా ఆయన ఎప్పుడూ అన్వేషిస్తుంటారు. అతడొక బలం, ఒక బలగం అపురూపమైన వ్యక్తిత్వం అందర్నీ అక్కున చేర్చుకునే తత్వం కావాల్సిన కాలంలో రావాల్సినట్టుగా వచ్చినవాడు లక్ష్మీనరసయ్య గుంటూరు అని అన్నారు సామాజిక చలనాల విశ్లేషణ కోసం ప్రతి క్షణాన్ని కేటాయిస్తూ, కవిత్వాన్ని విశ్లేషిస్తూ, దళితబహుజన మైనారిటీల హక్కుల కోసం తపిస్తూ, బలహీనుడి పక్షం వహిస్తూ తన కాలాన్ని, కలాన్ని తనకోసంకాక, సమాజంకోసం అర్పిస్తూ నిలబడ్డ కలంయోధుడు. విలువైన మనిషి విలువైన సాహిత్యకారుడు విలువైన సాహిత్యవిమర్శకుడు గొప్ప వక్త గుంటూరు లక్ష్మీనరసయ్య అని అన్నారు. అవార్డు గ్రహీత లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ దళిత బహుజన శ్రామిక స్త్రీ అమ్మ ఎదిరెపల్లి మశమ్మ పేరిట పురస్కారం ఇవ్వడం నాకు గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ పురస్కారాల కన్నా ప్రజల చేత ప్రజల యొక్క తాత్వికత పై పురస్కార ఇవ్వటం గొప్ప విషయం అని ఈ విషయంలో ఎదిరెపల్లి కాశన్న ఉద్యోగం లేకపోయినా







నాలాంటి సాహిత్య కారులని గుర్తించి ప్రత్సహించడం అభినందనీయమని అన్నారు చనిపోయిన అమ్మను అవార్డు ద్వారా బతికించాడని ఇలాంటి విషయం లో ఎదిరెపల్లి కాశన్నను స్పూర్తిగా తీసుకొని కవులను సాహిత్యాలను ఆదరించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎదిరెపల్లి కాశన్న,కోట్ల వెంకటేశ్వర రెడ్డి జెట్టి ధర్మరాజు,ముచ్చర్ల దినకర్, కందికొండ మోహన్, వహీద్ ఖాన్ ,గుడిపల్లి నిరంజన్ డాక్టర్.దశరథం, వర్మ, బొల్లం శ్రీను,ప్రతాప్ కౌటిల్య, కల్వకోలు మద్దిలేటి ,నాగవరం బాల్ రాం, ఖాజా,దేవరాజు,బంగారయ్య,యోగానందం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : డిసెంబర్ 15( వుదయం ప్రతినిధి) : రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు .ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతు సేవ సేవా దుకాణ సముదాయ భవనాన్ని ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాందేనని అన్నారు. రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లు కొన్న నాలుగు రోజుల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. సన్న వడ్లకు బోనస్ 500 చొప్పున ఇవ్వడం జరిగిందని అన్నారు. రాబోవు కాలంలో అందరూ రైతులు సన్న వడ్లను పండించాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. సన్న వడ్లు పండినచో రాష్ట్రంలో రాబోవు కాలంలో రేషన్ బియ్యం, అంగన్వాడీ కేంద్రాల్లో, హాస్టల్లో, స్కూళ్లలో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడే రాజకీయంగా ఉండాలని ఆ తర్వాత అందరూ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. మండలంలో ఆరు, ఏడు చెరువులకు కాలువలు లేకుంటే మోటార్ల సహాయంతో చెరువులను నింపుతున్నట్లు తెలిపారు .రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు .రాష్ట్రంలో ఆలేరు అభివృద్ధిలో ముందంజలో ఉందని అన్నారు. ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీలు అందజేస్తామని అన్నారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు లోన్లు కూడా ఇప్పిస్తున్నట్లు తెలిపారు. మోటకొండూర్ మండలంలో పిఎసిఎస్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పిఎసిఎస్ గోదాము ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు .రైతులకు గిట్టుబాటు ధర, వడ్ల కొనుగోలులో రాష్ట్రంలో ఆలేరు ముందంజలో ఉందని అన్నారు. అందరం కలిసి మెలిసి ఉండి ఆలేరు అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బొమ్మలరామారం చైర్మన్ గుదే బాల నరసింహ, ఆలేరు చైర్మన్ మొగుల గాని మల్లేష్ గౌడ్, యాదగిరిగుట్ట చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి ,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మాజీ సర్పంచులు సోమొల్ల వెంకటేష్, పోగుల ఆంజనేయులు, టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి ,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు బోరెడ్డి రాంరెడ్డి, ఎలగల రాజయ్య, పడాల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్లు, పాల్గొన్నారు

# రామాలయంలో వైభవంగా దత్తాత్రేయ జయంతి హెూమ పూజలు...

### శాస్త్రోక్తంగా సామూహిక రమ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు..

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు..



నాగర్ కర్నూల్ డిసెంబర్ 15(వుదయం ప్రతినిధి): మార్గశిర మాస పౌర్ణమి, దత్తాత్రేయ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రాంనగర్ లో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. రామాలయ ప్రధానార్చకులు కందాదై వరదరాజన్ అయ్యంగార్ భక్తులచే దత్తాత్రేయ స్వామికి సామూహికంగా పంచామృత అభిషేకాలు, వేదమంత్రోచరణాల మధ్య నిర్వహించారు. అనంతరం దత్తాత్రేయహెూమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. దత్తాత్రేయ హెూమం చేయడంతో గురు బలం పెరుగుతుందన్నారు. పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాల పాటు వేద ఆశీర్వచనం చేశారు. ప్రతినెల పౌర్ణమికి నిర్వహించే సామాజిక వ్రతాలలో 12మంది దంపతులు,అధిక సంఖ్యలో మహిళలు భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సూక్ష్మంలో మోక్షమార్గము పొందుటకు రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం,పాల్గొనడం, కథ వినడం, స్వామి వారి తీర్థప్రసాదల స్వీకరణ చేయడంతో విశేషఫలితం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం అన్న ప్రసాద కమిటీ వారిచే అన్నప్రసాద వితరణ చేశారు. రామాలయ భజన మండలి సత్యసాయి భక్తులచే భక్తి శ్రద్ధలతో భజనలు చేశారు. నేటినుండి రామాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు.. ఈనెల 16 నుండి సంక్రాంతి పండుగ వరకు 30 రోజుల పాటు ప్రత్యేకంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు గోదాదేవి మాత,స్మరణ కుంకుమార్చన పుష్పార్చన, సేవా కాలం, తెల్లవారుజామున 5 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు. ఈకార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసచార్యులు,అర్థం రవీందర్,మల్లేష్,గొల్ల రాములు,వల్వ శ్రీనివాసులు,శారద, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : డిసెంబర్ 15 ( వుదయం ప్రతినిధి): : తుర్కపల్లి మండలంలోని వెంకట పూర్ గ్రామ పరిధిలో గల జీఆర్ఎస్ కన్వెన్షన్ హాలులో ఆదివారం శ్రీ హరిహరసుతుడు అయ్యప్ప స్వామి వారి మహాపడి పూజ కార్యక్రమం జీ అర్ ఎస్ కన్వెన్షన్ హాలు అధినేత జీ రమేష్ చేతుల మీదుగా పత్తిపాటి రామారావు గురుస్వామి ఆధ్వర్యంలో మాహాపడి పూజను ఘనంగా నిర్వహించారు ముందుగా గణపతి పూజ,సుబ్రమణ్య స్వామి పూజ,అయ్యప్ప స్వామి ఆదంగా పూజ,అష్టోత్తరం నిర్వహించి పంచామృతాలతో అభిషేకించి,పూలతో అలంకరించి పూజలు నిర్వహించి పడిని వెలిగించారు భజనలు చేస్తూ భక్తితో శ్రీ అయ్యప్ప స్వామిని వేడుకున్నారు అనంతరం అన్నప్రసాద వితరణ,తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ మాహాపడి పూజలో గురుస్వాములు పత్తిపాటి హనుమంత రావు,తిప్పారం నగేష్, తిప్పారం బహ్మచారి,పుట్ట ఆంజనేయులు,కట్కూరి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు,పల్లే నరేష్, శాగర్ల పరమేష్,పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్,లింగాల నరసింహ, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, గంగరబోయిన కార్తిక్,కశిర బోయిన బాలకృష్ణ,గిద్దె కరుణాకర్, జిట్టా బాలకిషన్,గిద్దె సుధాకర్,దానబోయిన బొందయ్య,గుంటి బాల మల్లేష్,కొడారి రామస్వామి, పోతరాజు కృష్ణ,కొండం మణికంఠ,గొప్ప సంతోష్ రెడ్డి అయ్యప్ప భక్తులు వెంకటాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నాన్న అభిమానుల్లో ఆనందం

- తండాల్లో కడు పేదరికం
- చేమర్చిన కళ్ళు.. తరుక్కుపోయిన హృదయం
- రాజకీయాలకతీతంగా సేవ సంకల్పం
- సంకల్ప బలం.. పేదరికానికి ఆధారం
- అందరి సహకారం.. వెలుగులకు శ్రీకారం
- సేవా సంకల్ప కృషివలుడు తాళ్ళురి గంగాధర్



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ (వుదయం ప్రతినిధి) : డోర్నకల్:తన జీవితంలో ఇది ప్రత్యేక రోజుగా అభివర్ణించారు సేవా సంకల్ప కృషివలుడు తాళ్ళురి గంగాధర్. నాన్నగారి (బాబు గారి)ని అభిమానించే గిరిజన తండాల్లో పర్యటించే అవకాశం తనకు లభించిందని మీడియాతో పంచుకున్నారు. తెల్లబండ తండా,రామకుంట తండా,ఎర్రకుంట తండా అనేక గిరిజన కుటుంబాలు కడు పేదరికంలో మగ్గుతున్నారు. దీనస్థితిని చూసి గుండె తరుక్కుపోయింది. ప్రస్తుతం తాత్కాలిక సహాయం అందించిన తన మనస్సు తృప్తి చెందలేదు. దీర్ఘకాల ప్రయోజనాలు వనగూరే ప్రణాళికలు రచించుటకు అడుగులు పడుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువతో మనందరి సహాయం అందిద్దాం. కొన్ని కుటుంబాలకు వెలుగుల్నిచ్చే బృహత్కర కార్యక్రమాలు కొనసాగించుదామని తన సంకల్పానికి చెయ్యి కలపాల్సిందిగా యువ సమాజాన్ని కోరారు. రాజకీయాలకతీతంగా సేవా ట్రస్ట్ కార్యక్రమాలు కొనసాగుతాయి. మీ అందరి సహాయ సహకారంతో నిజమైన నిరుపేదలకు బాసటగా నిలబడదాం. కలుషితమవుతున్న సమాజంలో మార్పు తీసుకురావడం మనందరి బాధ్యత. ఐక్య సంకల్ప బలంతో జీవనోపాధికి ఆధారమవుదాం అని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వం సగరులను భవన నిర్మాణ కార్మికులుగా గుర్తించాలి

### సగరులను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చాలి

### సగరుల అభివృద్ధిని విస్మరించిన రాజకీయపార్టీలను ఓడిస్తాం

### సగరులు వచ్చే ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోటీలో నిల్చుంటాం

### సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్





నాగర్ కర్నూల్ డిసెంబర్ 15(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోని సగరులను భవన నిర్మాణ కార్మికులుగా గుర్తించాలని, సగరులను బీసీ డీ గ్రూప్ నుంచి బీసీ ఏ గ్రూపు గా గుర్తించాలని రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శ్రీపురం రోడ్ లోని నెల్లికొండ కాంప్లెక్స్ భవనంలో సగర సంఘం జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ మరియు జిల్లా సగర సంఘం అధ్యక్షుడు గట్టు శీను హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సగర కులస్తులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాల్ లో సగరుల కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో మహిళా కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో సగరుల జనాభా అత్యధికంగా ఉందని అందుకు తగ్గట్టుగా రాబోయే ఎఎన్నికలలో సగరులు పెద్ద ఎత్తున సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎంపీటీసీలుగా జెడ్పిటిసిలుగా, మున్సిపల్ కౌన్సిలర్ లుగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఆయా పట్టణాల్లో ఆయా మండల కేంద్రాల్లో సగర జనాభాను దృష్టిలో ఉంచుకొని వివిధ రాజకీయ పార్టీలు సగరులకు పోటీలో నిలబడేందుకు అవకాశం ఇవ్వాలని తెలిపారు. సగరులను విస్మరించిన పార్టీని భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా ఓడించడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఏ రాజకీయ పార్టీకి మేము వ్యతిరేకం కాదని ఏ రాజకీయ పార్టీ ఏ రాజకీయ నాయకుడు తమ సగరులను గుర్తిస్తారో వారికి అనుకూలంగా మేము పోరాడుతామని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 166 జీవోను పునరుద్ధరించాలని సగరులను నిర్మాణ భవన కార్మికులుగా గుర్తించాలని బిసి డి నుండి బీసీ ఏ లోకి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ రంగంలో 90 శాతం సగరులే ఉన్నారని 59 జీవోను సవరించి 25% ప్రభుత్వ కాంట్రాక్టు పనులను సగరులకు కేటాయించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సగరుల అభివృద్ధికి తోడ్పాటు కు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని విన్నవించుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సంఘం నాయకులు, రాష్ట్ర యువజన సంఘం నాయకులు, రాష్ట్ర మహిళా సంఘం నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు మరియు నాగర కర్నూల్ జిల్లా సగర భందువులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో మొదటి రోజు గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినవి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షల్లో మొదటి రోజు ఆదివారం ఉదయం పెపర్ 1, మధ్యాహ్నం పేపర్ 2 నిర్వహించగా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేసిన 32 పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించి, గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా జరిగేలా పర్యవేక్షణ కొనసాగించారని తెలిపారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పరీక్షలను అధికారులు పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 32 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 9731 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్ 1 కు ఉదయం 4772 మంది హాజరయ్యారన్నారు. 4959 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని, 49శాతం హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు . మధ్యాహ్నం జరిగిన రెండవ పేపరుకు 4755 మంది అభ్యర్థులు హాజరు కాగా 4976 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని వివరించారు. మొత్తంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఈ నెల 17న ఉచిత కంటి వైద్య శిబిరం..





మద్నూర్ (వుదయంప్రతినిది) : మండల కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మద్నూర్ తాలుకా విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామారావు, ప్రధాన కార్యదర్శి గంగారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, విశ్రాంతి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులు మరియు తాలూక ప్రజాలు కూడా ఇ ఉచిత కంటి వైద్య శిబిరని కూడ సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘం వారు తెలిపారు.

# పెద్ద ఎక్లరా గ్రామం లో ఈనెల 17న మండల మహా పడిపూజ





(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా గ్రామం లో ఈ నెల17న మంగళవారం అయ్యప్ప స్వామి సామూహిక మండల మహా పడిపూజ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు తెలిపారు. మధ్యాహ్నంమ 12-00 గం నుండి సా 4-00 గం వరకు బిక్షా కార్యక్రమము (అన్నప్రసాదం), సా 6-00 గం నుండి ఏకాదశ రుద్రాభిషేకము, భజన, మెట్లపూజ, హారతి, తదుపరి తీర్థ- ప్రసాదములు అల్పహార కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

# రైతుల కంట్లో కన్నీరు కరెంట్ పై కాంగ్రెస్ నిర్లక్ష్యం

**సంవత్సరం క్రితం నియోజకవర్గానికి మూడు సబ్ స్టేషన్లు 33/11 కె.వి మంజూరు.**

**సంవత్సర కాలంగా ప్రారంభము కాని పనులు**

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిన టెండర్ ప్రక్రియ**

**లో వోల్టేజ్ సమస్యతో ఎండనున్న పంటలు**

**వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి రైతుల పంటలు కాపాడాలని డిమాండ్**

**నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



నర్సంపేట డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) : నర్సంపేట నియోజకవర్గం లోని వ్యవసాయానికి మరియు గృహ అవసరాలకు లో వోల్టేజ్ సమస్య రాకుండా పెరుగుతున్న కరెంటు డిమాండ్ కు అనుగుణంగా 33/11 కేవీ మూడు సబ్టేషన్ లను గతంలో మంజూరు చేయించడం జరిగిందని నర్సంపేట మున్సిపాలిటీలోని ద్వారక పేట, నర్సంపేట రూరల్ మండలంలో గురజాల నల్లబెల్లి మండలంలోని కొండాపూర్ ప్రాంతాలలో సబ్ స్టేషన్ లను మంజూరు చేయించడం జరిగిందని పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. సబ్ స్టేషన్ల నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులను సంపూర్ణంగా తీసుకురావడం జరిగిందాని గత సంవత్సర కాలంగా నిర్మాణ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు దీంతో రైతులు రెండో పంట వేసుకున్న వారికి కరెంటు సమస్య లో వోల్టేజ్ సమస్య ఎదురవుతూ పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని కావున తక్షణమే సబ్ స్టేషన్ నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని కరెంటు అధికారులు మరియు గెలిచిన ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# సిసి రోడ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



కోరుట్ల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 2వ వార్డులో 15 లక్షల రూపాయలతో చేపడుతున్న సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆదివారం భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని కోటి కి పైగా నిదులు 2వ వార్డుకి కేటాయించి అభివృద్ధి చేయటం జరిగిందనీ జగిత్యాల అభివృద్ధి కి 100 కోట్ల కు ప్రతి పాదనలు పంపామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంతో ఉండి టుఫిడ్ మున్సిపల్ నిదులు 10 కోట్ల వరకు బకాయి బిల్లులు మంజూరు చేశారన్నారు 20 కోట్ల పనులకు పనులు ప్రారంభం కానున్నాయని డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం కాంట్రాక్టర్ రాని పరిస్థితి అని డబల్ బెడ్ రూం ఇండ్ల శంకుస్థాపన తర్వాత 2.5 సంవత్సరాల తర్వాత మళ్ళీ పనులు ప్రారంభించి పూర్తి చేశామని త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు కోసం 34 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందని 2వ వార్డులో 82 మందికి డబల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయటం జరిగిందన్నారు ప్రతి పక్షాల అసత్య మాటలు నమ్మి మోసపోవద్దన్నారు నూతన ఇండ్ల నిర్మాణం చేపట్టే వారు సెట్ బ్యాక్ తీసుకొని నిర్మాణం చేపట్టాలని భవిష్యత్ కి ఆదర్శంగా నిలవాలని కోరారు ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం స్థానిక కౌన్సిలర్ బద్దం లత జగన్ సీనియర్ నాయకులు పురుషోత్తం రావు దయాల శంకర్ బాలే శంకర్ రాజు కుమార్ గిరి ప్రబాత్ శరత్ రావు కౌన్సిలర్ లు చుక్క నవీన్ పంబాల రాం కుమార్ ఏఈ శరన్ కౌన్సిలర్ లు యూత్ నాయకులు మహిళలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు...



కోరుట్ల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఆదివారం నవతరం యూత్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని భారత రత్న ఉక్కు మనిషి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ 74వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఈసందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమమంలో ఆయన కీలకపాత్ర పోషించారని కొనియాడారు నిజాం మెడలు వంచి హైదరాబాద్ (తెలంగాణ) సంస్థానంను విమోచన గావించారన్నారు 565 సంస్థానాలను అఖండ భారతావనిలో చేర్చారన్నారు బలమైన సంపన్న భారత దేశానికి పునాది వేసిన యోధుడన్నారు ఆయన మార్గం దేశ ఐక్యత సమగ్రత సార్వభౌమత్వాన్ని ఎప్పుడు స్పూర్తినిస్తుందన్నారు యువత వారిని స్పూర్తిగా తీసుకుని పటేల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఏకార్యక్రమంలో రాచమడుగు వెంకటేశ్వరరావు మాల్యాల మారుతి కాసోజి ప్రతాప్ గాంధారి శ్రీనివాస్ అశోక్ గౌడ్ దొమ్మటి రాజేందర్ వీరేంధర్ ఓజ్జల రాకేష్ భానుచందర్ దొమ్మటి రాజు భరత్ పాల్గొన్నారు

# పావని కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం...



కోరుట్ల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 16మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణి చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టీవీ సూర్యం పిఎసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి నాయకులు అయిల్నేని సురేందర్రావు మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ పురిపాటి రాజిరెడ్డి చంద్ర రెడ్డి సత్తి రెడ్డి కౌన్సిలర్ అల్లే గంగసాగర్ దాసరి ప్రవీణ్ ప్రభాత్ సింగ్ ఠాగూర్ కత్రోజ్ గిరి కూతురు శేఖర్ చిట్ల మనోహర్ ఏనుగుల రాజు నాయకులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్‌కు సన్మానం...



కోరుట్ల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామం పద్మశాలి సంఘ భవనంలో కథలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరి ప్రసాద్ లను శాలువాతో సత్కరించిన పద్మశాలి సంఘం అధ్యక్షులు రాచర్ల లక్ష్మీపతి ఉపాధ్యక్షులు చిలువేరి రాజేశం తాజా మాజీ సర్పంచ్ పోతు సింధూజ శేఖర్ ఈ కార్యక్రమంలో గుంటుక నీరజ మనోహర్ కార్యదర్శి వాసాల నర్సయ్య కోశాధికారి ఆడెపు శంకర్ మాజీ కుల పెద్దలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్లకు క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తా...

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ క్రికెట్ క్రీడాకారుల కోసం ప్రత్యేక మైదానం ఏర్పాటు చేస్తానని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు ఆదివారం స్థానిక కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన కేపీఎల్ క్రీడాకారుల వేలంపాట కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ మంత్రి జువాడి రత్నాకర్ రావు పేరిట క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించడానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ కు హెచ్సీఏ తో గుర్తింపు వచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు అనంతరం కేపీఎల్ క్రికెట్ క్రీడాకారుల వేలంపాటను ఆయన ప్రారంభించారు ఈకార్యక్రమంలో కేపీఎల్ టోర్నీ నిర్వాహకులు మోయిజ్ బాలరాజ్ అబూబాకర్ అస్లాం వాసి కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ లీగల్ అడ్వైజర్ బోయిని సత్యం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



కోరుట్ల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయనను వారు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు జువ్వాడి కృష్ణారావు ఎమ్మెల్సీ మాజీమంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మల్లన్న పండుగ



కామారెడ్డి జిల్లా (వుదయంప్రతినిది): జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఆదివారం మల్లన్న పండుగను కురుమ కులస్తులు మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులందరూ కలిసి ప్రతి ఏట ఈ మల్లన్న సత్తి పండగ పౌర్ణమిసందర్భంగా కురుమ సోదరులు సోదరీమణులు హారతులతో నిండు కలసలు దేవునికి ప్రత్యేకంగా చేసిన నైవేద్యములు తీసుకొని గ్రామంలోని హనుమాన్ మందిరం నుండి ఊరేగింపుగా మల్లన్న గుడి వరకు. ఒగ్గుడోలు భజనలతో ఊరేగింపుగా వెళ్లి మల్లన్నకు ప్రత్యేకంగా పూజలు చేసి పసుపు బండారం ఎగరవేసి ఘనంగా మల్లన్న పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలోబస్వాపూర్ కురుమ కులస్తులు మహిళలుగ్రామ చిన్న పెద్దలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బండాయప్ప స్వామి పుణ్యతిథి..



కామారెడ్డి జిల్లా (వుదయంప్రతినిది): జుక్కల్ నియోజకవర్గం మండలకేంద్రంలో సంస్థాన్ బండాయప్ప మఠం వద్ద సోమలింగ శివాచార్య మహారాజ్ ఆధ్వర్యంలో ఆదివారం సద్గురు బండాయప్ప స్వామి పుణ్యతిథిని ఘనంగా నిర్వహించారు. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ ఎన్ రాజు శ్రీహరి, డా రాజు, సంజు పటేల్, శ్రీనివాస్, తదితరులున్నారు..

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ..



కామారెడ్డి జిల్లా (వుదయంప్రతినిది) : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలంలోని కారేగాం, ధర్మారం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆదివారం పరామర్శించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి వారికి ధైర్యం చెప్పారు. బి ఆర్ స్ నాయకులు విజయ్, ప్రతాప్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఈ నెల 17న ఉచిత కంటి వైద్య శిబిరం

కామారెడ్డి (వుదయంప్రతినిది) : మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మద్నూర్ తాలుకా విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామారావు, ప్రధాన కార్యదర్శి గంగారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, విశ్రాంతి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మరియు తాలూక ప్రజాలు కూడ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.




# అయ్యప్ప పడిపూజల పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



కోరుట్ల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు

# జువ్వాడి భవన్ లో అయ్యప్ప స్వామి పడి పూజ...

**- శాస్త్రోక్తంగా అయ్యప్ప మహా పడిపూజ - స్వామి శరణు ఘోషతో మారుమ్రోగిన ఏసుకొని గుట్ట**





కోరుట్ల డిసెంబర్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఏసుకొని గుట్ట ప్రాంతంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు ముందుగా పుణ్యాహవాచనం గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అనంతరం అయ్యప్ప 18వ మెట్ల పూజను శాస్త్రోక్తంగా నిర్వహించి కర్పూరం వెలిగించారు ఇట్టి పడి పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వాములు పాల్గొని భక్తి గీతాలను అలరించారు స్వాములు చేసే భజనలు భక్తి గీతాలు వచ్చిన భక్తులను అలరించాయి ఈ సందర్భంగా స్వాముల శరణు ఘోషతో ఏసుకొని గుట్ట ప్రాంతం మారుమ్రోగింది ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులతో పాటు కుమారుడు అశ్విత్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నాయకులు అన్నం అనిల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవణ్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షులు శశిందర్ రెడ్డి మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లాడి శ్రీనివాస్ పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం జిందం లక్ష్మీనారాయణ మోర్తాడ్ లక్ష్మీనారాయణ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఏతిరాజం నర్సయ్య రాంచంద్రం వెంకటేష్ గౌడ్ జెట్టి లింగం రాజేందర్ గంగాధర్ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దీక్షా స్వాములు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.